అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక


aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక: డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:
93962 18955

సంపుటి : 17 సంచిక : 242 | 12-10-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## సిఎం రేవంత్ రెడ్డి

# నల్లమల పిల్లి



- కృష్ణా, గోదావరి నీళ్లు దోస్తున్నా ఉలుకేదీ
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వెటకారం

2 లో..

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల పిల్లి అని మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. కింది నుంచి గోదావరి నీళ్లు ఏపీ తీసుకుపోతే.. పైన కృష్ణా నీళ్లు కర్ణాటక తీసుకుపోతే, మన బ్రతుకు ఏం కావాలని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి మొన్న మల్లికార్జున ఖర్గేను పరామర్శించడానికి కర్ణాటకకు వెళ్లినప్పుడు, ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు గురించి సిద్ధరామయ్య, శివకుమార్ దగ్గర మాట్లాడుతాడను కున్నా. వాళ్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అయినా రేవంత్ రెడ్డి మాట్లాడలేద

# కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ



- మేడారం కాంట్రాక్టుల విషయంలో రచ్చ
- వరంగల్‌లో వేలు పెడుతున్న పొంగులేటి
- మండిపడ్డ కొడా సురేఖ దంపతులు

2 లో..

మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం మరువక ముందే.. కాంగ్రెస్ క్యాబినెట్ మంత్రుల మధ్య మరో లొల్లి మొదలైంది. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఆ శాఖకు చెందిన మంత్రుల మధ్య విభేదాలు ముదిరి రచ్చకెక్కాయి. మంత్రి పొంగులేటిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు.

## తెలంగాణ ఐకానిక్‌గా

# టీ స్క్వేర్ నిర్మాణం



- నవంబర్ నెలాఖరుకల్లా పనులు చేపట్టాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

టీ స్క్వేర్ నిర్మాణం తెలంగాణ ఐకానిక్‌గా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏఐ హబ్, టీస్క్వేర్ ప్రాజెక్టులపై ఐసీసీసీలో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, టీజీఐఐసీ సంయుక్తంగా ఈ రెండు ప్రాజెక్టులు చేపడుతున్నాయి. రాయదుర్గం సమీపంలో చేపట్టనున్న టీస్క్వేర్ నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరుకు ప్రారంభించాలని సీఎం దిశా నిర్దేశం చేశారు.

## హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్



బీసీ రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు కి వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవో 9 పై తెలంగాణ హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

# పదేళ్లలో కాళేశ్వరం కడితే..మూడేళ్లకే కూలింది



2 లో..

- అయినా రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి
- కృష్ణాగోదావరి జలాల్లో రాజీపడేది లేదు
- ఆల్మట్టి ఎత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం
- హరీష్ రావు అబద్దాల ప్రచారం మానుకోవాలి
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్

తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు తాము పోరాడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఇప్పటికే లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే ఆలమట్టి ఎత్తు పెంపునకు వ్యతిరేకంగా కూడా తాము ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.



# నోబెల్ శాంతి బహుమతి ఇమ్మని అడగలేదు

- మచాడతో ఫోన్‌లో మాట్లాడనని ట్రంప్ వెల్లడి
- ఆమె పోరాటానికి తన మద్దతు ఉంటుందని ప్రకటన

## వికసిత్ భారత్‌లో రైతులది

# ముఖ్య భూమిక

- ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి
- ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి
- జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం
- సాగు వ్యయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ
- ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ

6 లో..



దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## 42 శాతం రిజర్వేషన్లకు

# కాంగ్రెస్ కట్టుబడి ఉంది

- బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మరోసారి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలుపై హైకోర్టు స్టే ఇచ్చినందున సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అక్కడ వెసులుబాటు దొరుకుతదని ఆశిస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లు ఆపటంలో అసలైన ముద్దాయి బీజేపీ అని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. గవర్నర్ దగ్గర బిల్లుని పెండింగ్ లో ఉంచారని.. గవర్నర్‌ను నియమించేది ఎవరని ప్రశ్నించారు. మూడు చట్టాలు ఒక ఆర్డినెన్సు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉందన్న ఆయన.. మోదీ బీసీ ప్రధాని అని చెప్పుకునే బీజేపీ నేతలు, బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఎందుకు ఒత్తిడి తీసుకురావటం లేదు? అని ప్రశ్నించారు.

# మెగా టెక్స్టైల్ పార్కులో ఉత్పత్తి

- ఎక్స్ వేదికగా
- కెటిఆర్ హర్షం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ఉత్పత్తిపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు.



ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. మొదటి యూనిట్ ఉత్పత్తి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ మార్కెట్లకు టీషర్టులు ఎగుమతి చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 2023లో కాకతీయ టెక్స్టైల్ పార్కులో ఫ్యాక్టరీలకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.

# సిఎం రేవంత్ రెడ్డి నల్లమల పిల్లి

### కృష్ణా, గోదావరి నీళ్లు దోస్తున్నా ఉలుకేదీ

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వెటకారం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల పిల్లి అని మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. కింది నుంచి గోదావరి నీళ్లు ఏపీ తీసుకుపోతే.. పైన కృష్ణా నీళ్లు కర్ణాటక తీసుకుపోతే, మన బ్రతుకు ఏం కావాలని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి మొన్న మల్లికార్జున ఖర్గేను పరామర్శించడానికి కర్ణాటకకు వెళ్లినప్పుడు, ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు గురించి సిద్ధరామయ్య, శివకుమార్ దగ్గర మాట్లాడుతాడను కున్నా. వాళ్ళ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అయినా రేవంత్ రెడ్డి మాట్లాడలేదు. ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుద్దని కనీసం బుద్ధి రేవంత్ రెడ్డికి లేదు. రాహుల్ గాంధీతో కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక ఫోన్ కూడా చేపించలేకపోతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి ఢిల్లీకి బ్యాగులు మోయడం ఒక్కటే పని కాదు.. తెలంగాణ బాగోగుల గురించి కూడా పట్టించుకో అని హరీష్ రావు సూచించారు. ఏపీ 463 టీఎంసీల నీళ్లు మళ్లిస్తే నేను మీద 112 టీఎంసీలు ఆపుకుంటా అని కర్ణాటక అంటుంది.. నేను 74 టీఎంసీలు ఆపుకుంటా అని మహారాష్ట్ర అంటుంది. 112 టీఎంసీలు కర్ణాటక, 74 టీఎంసీలు మహారాష్ట్ర ఆపితే మన పరిస్థితి ఏంది. మాట్లాడితే నల్లమల బిడ్డ అంటాడు.. ఆ నల్లమలను అనుకొని పారే కృష్ణా నదిలో ఆ మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరిగితే ఎందుకు మాట్లాడటం లేదు. నువ్వు నల్లమల పులివా, పిల్లివా, ఎలుకవా.. ఎందుకు మాట్లాడటం లేదు. పులి అయితే మాట్లాడేవాడివి.. పిల్లివి, ఎలుకవు కాబట్టి మాట్లాడటం లేదు అని హరీశ్‌రావు ఘాటుగా విమర్శించారు.

# కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ

### మేడారం కాంట్రాక్టుల విషయంలో రచ్చ

### వరంగల్‌లో వేలు పెడుతున్న పొంగులేటి

### మండిపడ్డ కొండా సురేఖ దంపతులు

**వరంగల్, అక్షరకలం ప్రతినిధి**

మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం మరువక ముందే.. కాంగ్రెస్ క్యాబినెట్ మంత్రుల మధ్య మరో లొల్లి మొదలైంది. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఆ శాఖకు చెందిన మంత్రుల మధ్య విభేదాలు ముదిరి రచ్చకెక్కాయి. మంత్రి పొంగులేటిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. వరంగల్ రాజకీయాలతోపాటు దేవాదాయ శాఖలో మంత్రి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నట్లు కొండా దంపతులు అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి ఫోన్ చేసిన కొండా మురళి ఆయనకు ఫిర్యాదు చేశారు. పొంగులేటి తన సొంత కంపెనీకి పనులు ఇప్పించుకుంటున్నారని తెలిపారు. ఆయన వల్ల జిల్లాలో తాము ఇబ్బంది పడుతున్నామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లా రాజకీయాలను ఖర్గేకి వివరించారు. పార్టీ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లారు. హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చిందని కొండా దంపతులు పేర్కొన్నారు. కాగా, ఇటీవల మేడారంలో పర్యటించిన సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి.. పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ జిల్లా రాజకీయాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జోక్యం చేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ నేత కొండా మురళి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో పొంగులేటి పెత్తనం ఏంటని ఆయన ప్రశ్నించారు. దీనిపై ఏఐసీసీకి ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖలో పొంగులేటి జోక్యంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేకు ఫిర్యాదు చేశారు. మేడారం టెండర్ల వ్యవహారంపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పొంగులేటి సొంత కంపెనీకి పనులు ఇప్పించుకున్నారని అందులో ఆరోపించారు. ఈ వ్యవహారంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతోపాటు మీనాక్షి నటరాజన్‌కు సైతం కొండా మురళి ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు.

# నోబెల్ శాంతి బహుమతి ఇమ్మని అడగలేదు

### మచాడతో ఫోన్‌లో మాట్లాడనని ట్రంప్ వెల్లడి

### ఆమె పోరాటానికి తన మద్దతు ఉంటుందని ప్రకటన

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**

ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ బహుమతి కోసం ట్రంప్ తహతహలాడిన విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ 'శాంతి' ఆశలపై నీళ్లు చల్లుతూ 2025 నోబెల్ శాంతి బహుమతి వెనెజువెలా ప్రధాన ప్రతిపక్ష నాయకురాలు, ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న మరియా కొరీనా మచాడోకు నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో శాంతి బహుమతి దక్కకపోవడంపై ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ మేరకు మరియా కొరీనా మచాడోతో ఫోన్‌లో సంభాషించినట్లు తెలిపారు. 'కొరీనా మచాడోతో ఫోన్‌లో మాట్లాడాను. నా గౌరవార్థం దాన్ని స్వీకరించినట్లు ఆమె నాతో చెప్పారు. అలా అని ఆ బహుమతి నాకు ఇచ్చేయమని నేను అడగలేదు. విపత్తు సమయంలో వెనెజువెలాలోని ప్రజలకు ఆమె చాలా సాయం చేశారు. నేను ఆమెకు తోడున్నా. ఇకముందు కూడా ఉంటా' అని వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి మరియా కొరీనా మచాడోను వరించిన విషయం తెలిసిందే. ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేసిన మచాడో వెనెజువెలా ఉక్కు మహిళగా కూడా పేరుపొందారు. టైమ్ మ్యాగజైన్ ప్రచురించిన ప్రపంచంలోని అత్యంత పలుకుబడిగల 100 మంది ప్రముఖుల జాబితాలో కూడా ఆమె చోటు దక్కించుకున్నారు. గత ఏడాది జరిగిన వెనెజువెలా పార్లమెంట్ ఎన్నికలలో భారీ స్థాయిలో రిగ్గింగ్ జరిగి ప్రస్తుత అధ్యక్షుడు నికొలస్ మదురో గెలుపొందిన తర్వాత 58 ఏళ్ల మచాడో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ శాంతి బహుమతి దక్కడంపై మరియా కొరీనా స్పందిస్తూ.. 'స్వేచ్ఛ కోసం, ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న వెనెజువెలా ప్రజలందరికీ ఈ గుర్తింపు గొప్ప ప్రేరణ ఇస్తుంది. లక్ష్యసాధనలో విజయానికి చేరువలో ఉన్నాం. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు మాకు మిత్రులు. ఈ పురస్కారాన్ని కష్టాల్లో ఉన్న వెనెజువెలా ప్రజలతోపాటు మా పోరాటానికి నిర్మాణాత్మక మద్దతు ఇస్తున్న ట్రంప్‌నకు అంకితం ఇస్తున్నా' అని అన్నారు.

# తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం

### నవంబర్ నెలాఖరుకల్లా పనులు చేపట్టాలి

### అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



టీ స్క్వేర్ నిర్మాణం తెలంగాణ ఐకానిక్‌గా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏఐ హబ్, టీస్క్వేర్ ప్రాజెక్టులపై ఐసీసీసీలో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, టీజీఐఐసీ సంయుక్తంగా ఈ రెండు ప్రాజెక్టులు చేపడుతున్నాయి. రాయదుర్గం సమీపంలో



చేపట్టనున్న టీస్క్వేర్ నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరుకు ప్రారంభించాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. టీస్క్వేర్‌లో ఆపిల్ వంటి అంతర్జాతీయ సంస్థల ఔట్‌లెట్లు ఉండాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ భవనాలను పరిశీలించాలని సూచించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖ ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఐకానిక్ బిల్డింగ్‌గా వి-హబ్ ఉండేలా నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో శనివారం మధ్యాహ్నం ఏఐ హబ్, టీస్క్వేర్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక, టీ ÷బైర్ ఎండీ వేణుప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నవంబర్ నెల చివరి కల్లా వి హబ్ పనులు ప్రారంభం కావాలని అధికారుల ను రేవంత్ రెడ్డి ఆదేశించారు. వి హబ్ నిర్మాణం కోసం జైకా ఫండ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వి హబ్ నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని చెప్పారు. వి హబ్‌లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔ÷-లటెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయడంతోపాటుగా వి హబ్ 24 గంటలపాటు పని చేయాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీల్లో భవనాలను పరిశీలించాలని ఆదేశించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.

# హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్

### 42శాతం బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం

### పార్టీ నేతలు, మంత్రులతో చర్చించిన సిఎం రేవంత్

బీసీ రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు కి వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవో 9 పై తెలంగాణ హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు ను స్టడీ చేసిన ప్రభుత్వం.. సీనియర్ కౌన్సిల్ తో సుప్రీంకోర్టు లో వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అభిషేక్ మను సింఘ్వి తో పాటు సిద్దార్థ దవే.. రిజర్వేషన్ల పై ప్రావీణ్యం కలిగిన అడ్వకేట్ లతో వాదనలు వినిపించాలని నిర్ణయించినట్లు సమాచారం. హైకోర్టు స్టే నేపథ్యంలో స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి తదితరులు జూమ్ మీటింగ్ లో మాట్లాడారు. హైకోర్టు స్థానిక సంస్థలు ఎన్నికల నోటిఫికేషన్, జీవో 9 మీద స్టే ఇవ్వడంపై తదుపరి చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. జీవో 9 ని అమలు చేసేందుకు సుప్రీం కోర్ట్ తలుపు తట్టాలని నిర్ణయానికి వచ్చారు. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ అన్నారు. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న లక్ష్యం గా ముందుకెళ్తోంది. బీసీలకు రిజర్వేషన్లు విషయం తేల్చే వరకు స్థానిక ఎన్నికలకు వెళ్లబోమని ఇప్పటికే మంత్రులు చెప్పారు. మరో వైపు సుప్రీం తీర్పు ప్రకారం పాతపద్దతిలో అంటే.. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు తెలిపింది. జీవో 9 పై మాత్రమే స్టే ఇచ్చిందని..రిజర్వేషన్ల విషయంలో క్లారిటీ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వానికి లేఖ రాసింది. మరోవైపు వచ్చే వారంలో క్యాబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. కాగా హైకోర్టు జీవో 9పై స్టే విధిస్తూ, 2 వారాల్లో పిటిషనర్లు కౌంటర్ దాఖలు చేయాలని, అలాగే 4 వారాల్లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. తాజాగా బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఆర్డర్ కాపీ వెలువడింది. జీఓ 9, 41, 42 ల పై హైకోర్టు స్టే విధించింది. ట్రిపుల్ టెస్టు పాటించకపోవడం పై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు మించి ఉండడాన్ని తప్పుబట్టింది. తదుపరి విచారణ డిసెంబర్ 3 కు వాయిదా వేసింది. వికాస్ కృష్ణా రావు గవాలి, రాహుల్ రమేష్ వాగ్ కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పులను హైకోర్టు పరిగణలోకి తీసుకున్నది.

# పదేళ్లలో కాళేశ్వరం కడితే..మూడేళ్లకే కూలింది

### అయినా రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి

### కృష్ణాగోదావరి జలాల్లో రాజీపడేది లేదు

### ఆల్మట్టి ఎత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం

### హరీష్ రావు అబద్దాల ప్రచారం మానుకోవాలి

### మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్

**హనుమకొండ, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు తాము పోరాడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఇప్పటికే లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే ఆలమట్టి ఎత్తు పెంపునకు వ్యతిరేకంగా కూడా తాము ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కట్టకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. అయితే నీటి పంపకాల పంచాయతీలో మంత్రి హోదాలో హాజరైన ఏకైక వ్యక్తిని తానేనని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మీరు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాకుండా పోయిందంటూ హరీశ్ రావుకు చురకలంటించారు. ఈ 22 నెలల్లో కాళేశ్వరం ప్రాజక్ట్ నయాపైసా కూడా పనికి రాలేదన్నారు. మంత్రి సీతక్కతో కలిసి హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి చుక్కనీరు లిఫ్ట్ చేయకుండా మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడో పంటలో కూడా భారతదేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 108.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పడుతోంది. దాంట్లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయబోతోంది. భారత దేశంలో ఇంత ధాన్యం ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయలేదని మంత్రి వివరించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో గోదావరి జలాలను ఆంధ్రకు అప్ప జెప్పారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా నీటిని తాము కాపాడుకుంటామని తెలిపారు. తప్పడు మాటల ద్వారా అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారంటూ హరీశ్ రావుపై మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ కట్టిన ఏకైక కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ కూలిపోయిందని వ్యంగ్యంగా అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ తుమ్మడిహెట్టి వద్ద ట్టటెడు మట్టి ఎత్త లేదని విమర్శించారు. గోదావరి జలాల విషయంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హరీశ్ రావు మాట్లాడిన మాటలలో వాస్తవాలు ఏమి లేవని.. ఈ తరహా ప్రచారాన్ని మానుకోవా లంటూ ఆయనకు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డుల కెక్కిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభమవుతాయన్నారు.గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందంటే అది భారత రాష్ట్ర సమితి పాలనలోనే. కృష్ణా జలాల్లో 511 టీఎంసీలు ఏపీ ప్రభుత్వం తీసుకోవచ్చని, తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని సంతకాలు చేసింది కేసీఆర్ ప్రభుత్వమే. మన నీటి హక్కులు కాపాడే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తున్నాం. నీటి వాటాల విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలే. గోదావరి- బనకచర్ల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఇదే విషయాన్ని గతంలో అనేక సార్లు చెప్పాం. కర్ణాటకలో అల్మట్టి డ్యాం ఎత్తు పెంపును కూడా వ్యతిరేకిస్తున్నాం. కృష్ణా జలాల్లో 70 శాతం తెలంగాణకే కేటాయించాలని మేం వాదనలు వినిపిస్తున్నాం. పదేళ్లలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే నిర్మించింది. అది కూడా మూడేళ్లకే కూలిందని మంత్రి ఉత్తమ్ అన్నారు. అవాస్తవాలు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెలే, మాజీ మంత్రి టి. హరీశ్ రావుకు తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అబద్దాలను ప్రచారం చేస్తూ ఆరోపణలు చేయడం సరికాదంటూ హరీశ్ రావుకు ఆయన హితవు పలికారు. బనకచర్లపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అంతేకాదు.. బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి పార్టీ వ్యతిరేకమని తాము మొదటి నుంచి చెబుతున్నామని గుర్తు చేశారు.

# ఐపిఎస్ అధికారి ఆత్మహత్యపై సిఎం దిగ్భ్రాంతి

### కలు దురహంకారానికి నిదర్శనమన్న రేవంత్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హర్యానా కేడర్ ఐపీఎస్ అధికారి, ఏడీజీపీ వై పూరన్ సింగ్ ఆత్మహత్య చేసుకోవడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా జరిగిన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కులం కారణంగా బలవంతంగా ఆత్మహత్య చేసుకున్న ఘటనకు ఈ ఐపీఎస్ అధికారి మృతి ఒక ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. అడిషనల్ డీజీపీ స్థాయి అధికారిని కులం పేరుతో వేధించడం చూస్తే.. సామాన్య ప్రజల దయనీయ జీవన పరిస్థితులను అర్థం చేసుకో వచ్చునన్నారు. ఇలాంటి అసహనకర సంఘటన చోటు చేసుకోవడం తీవ్ర ఆందోళనకరమని విచారం వ్యక్తం చేశారు. అణచివేతకు గురైన వర్గాల పట్ల చూపిస్తున్న ద్వేషం.. సమాజాన్ని విషపూరితం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా అవమానకర సంఘటనల వల్ల రాజ్యాంగం, సమానత్వంతోపాటు న్యాయంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందన్నారు. అణగారిన వర్గాలపై ఈ తరహా దాడులను ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలంటూ ఈ సందర్భంగా ప్రజలకు సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. ఇది ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఘటనపై దేశంతోపాటు ప్రజలంతా ఆలోచించాలన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

------------

# అడవి పందుల సమస్యా...

### వాటిని చంపి తింటే పోలా

### కేరళ మంత్రి షాకింగ్ సలహా

**తిరువనంతపురం,**

అడవి పందులు దాడులు చేస్తు..వాటిని కాల్చుకుని తినండి. ఇక సమస్యే ఉండదని కేరళ మంత్రి ప్రజలకు ఉచిత సలహా పడేశారు. తమ సమస్యను పరిష్కారించాలని కోరుతూ వచ్చిన ప్రజలకు కేరళ మంత్రి ఇచ్చిన సూచనతో వారు కంగుతిన్నారు. శనివారం పాలమేల్ గ్రామ పంచాయతీ నిర్వహించిన ఓ కార్యక్రమానికి కేరళ వ్యవసాయ మంత్రి పి.ప్రసాద్ హాజరయ్యారు. ఈ నేపథ్యంలో పంట పొలాలలో అడవి పందుల సమస్యను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు ఆయనను కోరారు. ఈ సమస్యకు అడవి పందులను చంపి తినడమే పరిష్కారమని.. మరేమార్గం లేదని ఆయన వారికి సూచించారు. అయితే కేంద్ర ప్రభుత్వం వాటిని చంపడానికి అనుమతివ్వదన్నారు. పంట నష్టాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే అడవి పందులను చంపి వాటిని తినేందుకు కేంద్రం ప్రజలకు అనుమతులివ్వాలని అన్నారు. ఈ విధంగా చేస్తేనే అడవి పందుల సమస్యను వేగంగా పరిష్కరించి, పంటలను కాపాడుకోగలమని కేరళ వ్యవసాయ మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. వాటిని చంపకుండా ఉండాలని చెప్పేందుకు అడవి పందులేమీ అంతరించిపోతున్న జాతి కూడా కాదని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# పూరన్ ఆత్మహత్యలో దర్యాప్తు ముమ్మరం

## రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాను తప్పించిన ప్రభుత్వం

**చండీఘడ్,**

హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య కేసుకు సంబంధించి అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఐపిఎస్ అధికారి ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాపై అధికారులు వేటు వేశారు. పూరన్ ఆత్మహత్యకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో హరియాణా పోలీస్ డైరెక్టర్ శత్రుజీత్ సింగ్ కపూర్‌తో పాటు రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాల పేర్లను చేర్చాలంటూ ఆయన భార్య సీనియర్ ఐఏఎస్ అధికారి అమ్నీత్ కుమార్ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఎస్పీని పదవి నుంచి తొలగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా.. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ అమ్నీత్ కుమార్‌కు లేఖ రాశారు. ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకోవడం తనను షాక్‌కు గురిచేసిందని.. ఎంతో బాధ కలిగించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయం కోసం మీరు చేస్తున్న పోరాటానికి కోట్లాది మంది భారతీయులు అండగా ఉన్నారంటూ ఆమె రాసుకొచ్చారు. 52 ఏళ్ల పూరన్ కుమార్ స్వరాష్ట్రం ఆంధ్రప్రదేశ్. మంగళవారం చండీగఢ్‌లోని తన నివాసంలో ఆయన రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీస్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు, ఇతర అధికారులు ఈ కేసులో నిందితులుగా ఉండటంతో తాను ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అమ్నీత్ కుమార్ ఆరోపించారు. దీనిపై పోలీసులు ఎఫ్ఐఆర్ ÷ల్ చేయగా.. అది అసంతృప్తిగా ఉందని, నిందితులందరి పేర్లు చేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

# దగ్గుమందుపై తమిళనాడు సర్కార్ నిర్లక్ష్యం

## తగు చర్యలు తీసుకోక పోవడంతోనే సిరప్ మరణాలు

## కేంద్ర ప్రభుత్వవర్గాల గుర్తింపు

**న్యూఢిల్లీ,**




రాష్ట్ర ఔషధ నియంత్రణ సంస్థ నిబంధనలను విస్మరించిందని, కేంద్రం చేసిన సిఫార్సులకు అనుగుణంగా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని గుర్తించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోక పోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్లోకి ప్రవేశించిందని పేర్కొన్నాయి. దగ్గుమందు మరణాలకు తమిళనాడు అధికారుల నిర్లక్ష్యమే కారణమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ కంపెనీని ఇప్పటివరకు వారు ఒక్కసారి కూడా తనిఖీ చేయలేదన్నాయి. దర్యాప్తులో భాగంగా కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ పలు వైఫల్యాలను గుర్తించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దగ్గుమందును తమిళనాడులోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం డైఇథైలిన్ ÷–లగ్లైకాల్ ఉందని తేలింది. ఇది అత్యంత విషపూరితమైనదిగా అధికారులు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ తన దర్యాప్తులో పలు లోపాలను గుర్తించినట్లు సమాచారం. ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారితీసిందని తెలిపాయి. ఆ ఫార్మా సంస్థలో ఏ ప్రభుత్వ ఏజెన్సీ ఆడిట్ నిర్వహించ లేదని తెలుస్తోంది. అలాగే ఔషధ తయారీ సంస్థగా ఈ కంపెనీ కేంద్ర పోర్టల్‌లో రిజిస్టర్ కాలేదని గుర్తించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చే గుడ్ మాన్యుఫాక్చరింగ్ ప్రాక్టీస్ సర్టిఫికేట్ లేకుండానే దశాబ్దాల పాటు ఫార్మా సంస్థ నడిచేందుకు తమిళనాడు ప్రభుత్వం అనుమతివ్వడాన్ని దర్యాప్తు సంస్థ ప్రశ్నించింది. విచారణలో భాగంగా కేంద్ర బృందానికి రాష్ట్ర అధికారులు సహకరించడం లేదని, ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించింది. కాగా, డ్రగ్స్ తయారీ యూనిట్లను తనిఖీ చేయడంలో కేంద్రం విఫలమైందని ఇప్పటికే తమిళనాడు విమర్శించింది. ఈ అంశంపై తమిళనాడు ఆరోగ్యశాఖ మంత్రి సుబ్రమణియన్ మాట్లాడుతూ.. మరింత హాని జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుందని చెప్పారు. ఇక, కంపెనీ యజమానిని రెండు రోజుల క్రితం అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

# ఆ ..ఆటో డ్రైవర్ కోటీశ్వరుడు

## సోషల్ మీడియా పోస్ట్‌తో షాక్

**బెంగుళూరు,**

సాధారణ ఆటో డ్రైవర్ కోట్లకు పడగలెత్తిన విషయం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఒక ఆటో డ్రైవర్ మహా అయితే రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు సంపాదిస్తుంటాడు. ఇక కొన్నిసార్లు ప్యాసింజర్లు లేకపోతే ఆటోవాలా పరిస్థితి అంతంతే. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో రోజంతా కష్టపడుతూ కుటుంబాన్ని అతికష్టం మీద పోషిస్తుంటారు. ట్రాఫిక్‌లో నానా అవస్థలు పడుతూ, ప్యాసింజర్ల కోసం ఆరాటపడడంలోనే రోజంతా గడిచిపోతుంది. ఇంటి ఖర్చులు, అప్పులు పోనూ చేతికి మిగిలేది అంతంతే. ఇక తెలుగు రాష్ట్రాల్లో అయితే చెప్పనక్కర్లేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలైనప్పటి నుంచి ఆటో నడుపుకునే వారి పరిస్థితి మరింత దిగజారింది. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి ఎన్నో సార్లు మొరపెట్టుకున్నారు. ఇదిలా ఉంటే.. ఆటోలో ప్రయాణిస్తున్న ఓ ప్యాసింజర్‌కు వినూత్న అనుభవం ఎదురైంది. కార్పొరేట్ మేనేజర్ కంటే ఎక్కువగా ఆటో డ్రైవర్ డబ్బులు సంపాదిస్తున్నాడని తెలిసి ఒక్కసారిగా అవాక్కయ్యాడు. కర్ణాటక రాజధాని బెంగుళూరుకు చెందిన ఆకాష్ ఆనందానీ అనే వ్యక్తి ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పోస్ట్ చూసి షాక్ తింటున్న యూజర్లు షేర్ చేయడంతో అది కాస్త వైరల్‌గా మారింది. ఆఫీస్ పనికోసం వెళ్తున్న ఆకాష్ ఆనందానీ, ఆటోలో బయల్దేరాడు. ఆటోవాలా పక్కన కూర్చొని ఆటో నడుపుతుండగా అతని చేతికున్న యాపిల్ వాచ్, ఎయిర్ పోడ్స్ చూసి ఒక్కసారిగా షాక్ అయ్యాడు. ఆటో డ్రైవర్‌కి యాపిల్ వాచ్ ఏంటని.. పూర్తి విషయాలు తెలుసుకుందామని అతనిని అడిగాడు. ఆటోడ్రైవర్ సమాధానాలు విని ఆ ప్యాసింజర్ ఒక్కసారిగా అవాక్కయ్యాడు. తనకు రూ.4-5 కోట్ల విలువచేసే రెండు ఇళ్లు ఉన్నాయని, వాటిని అద్దెకు ఇస్తే నెలకు రూ.2-3 లక్షల ఆదాయం వస్తుందని ఆటోవాలా చెప్పుకొచ్చాడు. అంతేకాదు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ కంపెనీలో భారీ పెట్టుబడి సైతం పెట్టినట్లు చెప్పాడు. వారం మొత్తం తాను ఆటో నడపనని.. కేవలం వారాంతంలో మాత్రమే తాను ఆటో నడుపుతానని చెప్పుకొచ్చారు. ఆటో డ్రైవర్ చెప్పిన విషయాలకు నివ్వెరపోయిన ఆ ప్యాసింజర్.. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అది కాస్త వైరల్ అయింది.

# కల్తీ మద్యానికి కర్త,కర్మ, క్రియ జగన్

## ఆనాటి కల్తీ మద్యం కేసులను మరిచారా

## జగన్ తీరుపై మండిపడ్డ వర్ల రామయ్య

**అమరావతి,**



గత 6 సంవత్సరాలుగా రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారటానికి కర్త, కర్మ, క్రియ జగనే అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కల్తీ మద్యం కుట్రదారులను ప్రోత్సహిస్తూ, కల్తీ మద్యానికి మూల విరాట్ కూడా జగనే అని అన్నారు. జగన్ దాయాదులైన వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి సౌత్ ఆఫ్రికాలో మద్యం వ్యాపారం చేస్తున్నారనేది నిజం కాదా అని ప్రశ్నించారు. వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి.. జగన్ వ్యాపార బినామీలు అవునా, కాదా? అని నిలదీశారు. దాయాదుల మద్యం వ్యాపారంలో కల్తీ జరుగుతోందని సౌత్ ఆఫ్రికా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారనేది నిజం కాదా అని అన్నారు. వైసీపీ కోవర్ట్ జయచంద్రా రెడ్డి.. వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి క్యాంప్‌లో తలదాచుకున్నారనేది నిజం కాదా అని మరో ప్రశ్న సంధించారు. మీరు ముఖ్యమంత్రిగా ఉండగా జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 27 మంది చనిపోతే, ఆ కేసును తప్పుదారి పట్టించింది మీరు కాదా? మీ పార్టీ నాయకుడు మల్లాది విష్ణు బార్‌లో కల్తీ మద్యం తాగి 6 గురు చనిపోతే, అతన్ని ఎందుకు సస్పెండ్ చేయలేదు? గతంలో సర్వేపల్లి, కావలి నియోజకవర్గాల్లో మీ నాయకులు కాకాణి గోవర్ధన్, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కల్తీ మద్యంలో భాగస్వాములైనది నిజం కాదా? వారిపై కేసులు ఉన్నది నిజం కాదా? వారిపై మీ పార్టీ తరపున క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోలేదు? మీ పార్టీ కోవర్ట్ అయిన జయచంద్రా రెడ్డిపై ప్రభుత్వం లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి, పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. జయచంద్రా రెడ్డి ఇప్పుడు ఎక్కడ తలదాచుకున్నాడో మీకు తెలియదా, జగన్ గారు? మీరు ముఖ్యమంత్రిగా ఉండగా మీరు సరఫరా చేసిన మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు ల్యాబ్‌లు నిర్ధారించింది నిజం కాదా? బాధ్యులపై వెంటనే చర్యలు ఎందుకు తీసుకోలేదు? నిన్న ఏలూరులో మద్యం తాగి ఒక వ్యక్తి చనిపోతే, అది కల్తీ మద్యంగా ప్రచారం చేశారు. అది కల్తీ మద్యం కాదని ఆర్ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ నిర్ధారించింది. దీనిపై మీ సమాధానం ఏమిటి జగన్? కల్తీ మద్యం సరఫరాకు మూలవిరాట్ మీరే అని మేము చెబుతున్నాం. దీనిపై బహిరంగ చర్చకు మీరు సిద్ధమా?' అంటూ జగన్‌పై వర్ల రామయ్య ప్రశ్నల వర్షం కురిపించారు.

# మరింత పెరిగిన బంగారం ధరలు

**హైదరాబాద్,**

:బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1, 24, 260కు చేరుకుంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 13, 900కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 24, 410కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 14, 050కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా పరుగులు తీస్తోంది. నిన్నటితో పోల్చుకుంటే ఈ రోజు కిలో వెండి ఏకంగా 3000 రూపాయలు పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర 1, 87, 000కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో వెండి ధర రూ. 1, 77, 000గా ఉంది. ఈ ఏడాది చివరి నాటికి కిలో వెండి ధర రెండు లక్షల రూపాయలకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేశారు. అయితే ప్రస్తుతం సిల్వర్ వేగం చూస్తుంటే అంత సమయం పట్టేలా కనిపించడం లేదు.

# అఫ్ఘాన్ మంత్రి మీడియా సమావేశం

## మహిళా జర్నలిస్టులకు అందని ఆహ్వానం

## తమకు సంబంధం లేదని వెల్లడించిన కేంద్రం

**న్యూఢిల్లీ,**

అఫ్ఘానిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ముత్తకీ పాల్గొన్న ప్రెస్ మీట్‌కు మహిళా జర్నలిస్టులను అనుమతించకపోవడంపై వివాదం రేగుతోంది. ఈ వివాదంపై తాజాగా కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఈ పత్రికాసమావేశం నిర్వహణలో తమ పాత్ర ఏమీ లేదని స్పష్టం చేసింది. పత్రికా సమావేశానికి సంబంధించి అహ్వానాలు ముంబైలోని అఫ్ఘాన్ కాన్సుల్ జనరల్‌లో గల కొందరు ఎంపిక చేసిన జర్నలిస్టులకు అందాయని విదేశాంగ శాఖ తెలిపింది. ఎంబసీ పరిసరాలు భారత ప్రభుత్వ పరిధిలోకి రావని కూడా స్పష్టం చేసింది. అఫ్ఘాన్ మంత్రి ప్రెస్ మీట్‌లో మహిళా జర్నలిస్టులు ఎవరూ కానరాలేదు. పత్రికా సమావేశానికి వెళ్లేందుకు ప్రయత్నించిన కొందరు మహిళలను కూడా అడ్డుకున్నట్టు వార్తలు వచ్చాయి. దీంతో, సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. మహిళా జర్నలిస్టులందరూ గౌరవప్రదమైన డ్రెస్ కోడ్‌నే అనుసరించినా వివక్ష ఎందుకని కొందరు నెట్టింట ప్రశ్నించారు. తాలిబాన్‌ల పాలనలో అఫ్ఘాన్ మహిళలు తీవ్ర అణచివేత ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. విద్య, ఉద్యోగం, రాజకీయ రంగంలో మహిళలపై అక్కడ తీవ్ర ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితిపై ఐక్యరాజ్య సమితి కూడా ఆందోళన వ్యక్తం చేసింది. మానవ హక్కుల ఉల్లంఘనలు సంక్షోభస్థాయికి చేరుకున్నాయని పేర్కొంది.


# శబరిమల బంగారం మాయం ఘటన

## దృష్టి మరల్చేందుకు సినీ ప్రముఖుల ఇళ్లపై దాడులు

## కేంద్రమంత్రి సురేశ్ గోపి సంచలన వ్యాఖ్యలు

**తిరువనంతపురం,**

కేరళలోని శబరిమల ఆలయంలోని బంగారు విగ్రహాల తాపడం బరువు తగ్గడంఇటీవల వివాదాస్పదమైన నేపథ్యంలో, ఈ ఘటనపై నటుడు, కేంద్ర మంత్రి సురేశ్ గోపి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. శబరిమల అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే సినీ ప్రముఖుల ఇళ్లపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. పాలక్కడ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సురేష్ గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఎదురైన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఈ ఆరోపణలు చేశారు. శబరిమల బంగారు సమస్య నుంచి దృష్టిని మరల్చేందుకు ఇద్దరు సినీ నటులను లక్ష్యంగా చేసుకున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఆ నటుల పేర్లను ఆయన ప్రస్తావించలేదు. శబరిమల బంగారు కవచాలకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ , ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లు ముమ్మర దర్యాప్తు చేస్తున్నాయన్నారు. కేంద్రమంత్రిగా దీనిపై తాను ఇంతకుమించి వ్యాఖ్యానించలేనన్నారు. ఇలాంటి ఘటనలు సాధారణమేనన్నారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే సంఘటనలు జరిగినప్పుడు.. ప్రముఖులే లక్ష్యంగా పోలీసులు చర్యలు తీసుకోవడం మామూలే అన్నారు. ఇలాంటివి మరిన్ని చూడాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి ఆ నటుల పేర్లు చెప్పనప్పటికీ.. భూటాన్ నుంచి లగ్జరీ కార్లను అక్రమంగా దిగుమతి చేసుకున్నారన్న కేసులో ఇటీవల పలువురి నటుల ఇళ్లల్లో కస్టమ్స్ అధికారులు దాడులు చేసిన సంగతి తెలిసిందే. మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి ఆఫీసుతో పాటు దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ సుకుమారన్, అమిత్ చకల్‌కల్ ఇళ్ల పైనా ఈ దాడులు జరిగాయి. దీంతో వీరిని ఉద్దేశించే సురేష్ గోపి తాజా వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.



# మతిస్థిమితం తప్పి మాట్లాడుతున్న పేర్ని

## మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,**

బందరులో ఓటమికి పేర్ని నాని మతిస్థిమితం కోల్పోయి బజారు రౌడీలా ప్రవర్తిస్తున్నారని మాజీ మంత్రి పేర్నినానిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పేర్ని నాని తీరుపై మండిపడ్డారు. ఒకప్పుడు ప్రజా ప్రతినిధిని అనే విచక్షణ మరిచి పశువు కంటే హీనంగా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. కల్తీ మద్యం కేసులోనే పేర్ని నాని అరెస్టై జైలుకెళ్లిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. బందరులో తెలుగుదేశం నాయకుల్ని తాను కంట్రోల్ చేస్తున్నా కాబట్టి పేర్ని నాని ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు తమకు నేర్పిన క్రమశిక్షణ కారణంగానే తెలుగుదేశం శ్రేణులు సంయమనం పాటిస్తున్నారని వెల్లడించారు. టీడీపీ నాయకులు ఎక్కడ కంట్రోల్ తప్పుతారో అనే భయంతో వారిని రోజూ సముదాయించాల్సి వస్తోందన్నారు. ఇదే తీరు కొనసాగితే పేర్ని నాని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. టీడీపీ శ్రేణులతో తన్నులు తిని సానుభూతి పొందాలని పేర్ని నాని భావిస్తున్నాడేమో అంటూ ఎద్దేవా చేశారు. పేర్ని నాని ఆగడలపై న్యాయ సలహా తీసుకుని చట్టపరంగా ముందుకెళ్తున్నా మన్నారు. అతని అసత్య ప్రచారాలపై పరువు నష్టం దావా కూడా వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మొలకల చెరువు కల్తీ మద్యంపై పూర్తి విచారణ జరుగుతోందని తెలిపారు. 20 మందిలో 14 మందిని అరెస్టు చేశామని.. జనార్ధన్‌ను కూడా కస్టడిలోకి తీసుకున్నామన్నారు. కల్తీ మద్యానికి లింక్‌లో ఉన్న వైన్ షాపును సీజ్ చేశామని తెలిపారు. బెంగళూరు, ఏపీ రాష్ట్రాల్లో నాలుగు టీంలు పెట్టామని.. ప్రతీ షాపుకు క్లియర్ ఇన్‌స్ట్రక్షన్లు ఇచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.



# పోలీసు విధులకు ఆటంకం

## వైసీపీ నేత పేర్ని నానిపై పోలీసుల కేసు

**మచిలీపట్నం,**


మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పేర్ని నానిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు డిఎస్‌పి సిహెచ్ రాజా స్పష్టం చేశారు. శుక్రవారం మచిలీపట్నం పోలీసు స్టేషన్‌లో నాని తన అనుచరులతో కలిసి పోలీస్ అధికారి విధులకు ఆటంకం కలిగించారని, ఆర్.పేట సీఐ ఏసుబాబుపై దౌర్జన్యం చేశారని తెలిపారు. ఈ మేరకు చిలకలపూడి స్టేషన్‌లో సెక్షన్ 353,506 క్రింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం వైసీపీ నేత సుబ్బన్నను ఓ కేసు విచారణ కోసం పోలీసులు పిలిచారు. ఈ క్రమంలో అక్కడికి వెళ్లిన పేర్ని నాని సీఐ విధులకు ఆటంకం కలిగించడంతో పాటు హల్‌చల్ చేశారు. సీఐతో పేర్ని నాని గొడవకు దిగారు. మెడికల్ కాలేజీ ధర్నా కేసులో తన అనుచరుడిని వేధిస్తున్నారని, విచారణ పేరుతో రోజూ స్టేషన్ కు పిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి రాగానే తానంటే ఏమిటో ఏపీ పోలీసులకు చూపిస్తానని పేర్ని నాని హెచ్చరించారు. ఈ ఉదంతానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో తీవ్రంగా పరిగణించిన ఎస్పీ.. మాజీ మంత్రిపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# శాంతికాముకులు ట్రంప్ లాగా ఉండరు !

ప్రపంచ ప్రజలు ఎవరు కూడా యుద్ధాలను కోరుకోవడం లేదు. ఘర్షణలను ఆహ్వానించడం లేదు. ప్రశాంతంగా బతకాలని కోరుకుంటున్నారు. ఇస్లామిక్ ఉగ్రవాదులు తప్ప మిగతా ప్రపంచమంతా ఇదే కోరుకుంటోంది. ఈ క్రమంలో కేవలం ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి కోసమే ట్రంప్ ప్రయత్నించడం వెర్రితనం తప్ప మరోటి కాదు. వాణిజ్య సుంకాలతో ప్రజలను అస్థిరంలోకి నెట్టిన ట్రంప్ ఎప్పిటకీ శాంతి కాముకుడు కాదు. బలవంతంగా గాజా, హమాస్ మధ్య శాంతి కుదిరినా అది ట్రంప్ ఖాతాలో వేయలేం. తనను తాను శాంతిదూత అని చెప్పుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కేవలం నోబెల్ ప్రైజ్ కోసమే విన్యాసాలు చేస్తున్నారు. యుద్ధాలే కాదు..ఆర్థిక యుద్ధాలు కూడా యుద్ధం కిందకే వస్తాయని ట్రంప్ తెలుసుకోవాలి. భారత్, పాక్ యుద్ధం సహా ఏడు యుద్ధాలు ఆపానని, ఈ ఏడాది తనకు నోబెల్ బహుమతి రావలని, లేదంటే అమెరికాను అవమానించినట్లేనని బెదిరింపులకు దిగుతున్నారు. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే తనకు పీస్ ప్రైజ్ ఎందుకు దక్కదంటూ, తాను అన్ని విధాల అర్హుడినని ప్రకటిస్తూ వస్తున్నారు. ఈ ఏడాదికి నోబెల్ బహుమతుల ప్రకటన మొదలైన తర్వాత ట్రంప్ మరింత బలంగా డిమాండ్ వినిపించారు. గాజాలో శాంతికి అమెరికా ప్రతిపాదించిన 20 సూత్రాల ప్రణాళికను ఇజ్రాయెల్, హమాస్ అంగీకరించాయని, కాల్పుల విరమణకు సంతకాలు చేసిన తర్వాత నోబెల్ శాంతి బహుమతికి తన పేరు ముందు వరుసలో ఉంటుందని చెప్పారు. పాక్, ఇజ్రాయెల్ వంటి దేశాలు ట్రంప్‌ను శాంతి బహుమతికి నామినేట్ కూడా చేశాయి. అయితే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ బహుమతికి ట్రంప్ అసలు అర్హుడేనా అన్న చర్చ సర్వత్రా జరుగుతున్నది. ఎందుకంటే పాలస్తీనా దురాక్రమణకు ఇజ్రాయెల్‌ను ఎగదోస్తున్నదే అమెరికా కాబట్టి ప్రపంచ ప్రజలకు అనుమానాలు ఉన్నాయి.. ఇక రష్యాపై పోరుకు ఉక్రెయిన్‌కు పెద్ద ఎత్తున ఆయుధాలు సరఫరా చేస్తున్నది కూడా అగ్రరాజ్యమే కావడం గమనార్హం. అదేవిధంగా అఫ్ఘానిస్థాన్‌లో తాము నిర్మించిన ఎయిర్ బేస్‌ను బలవంతంగానైనా ఆక్రమిస్తామని, కెనడా కూడా అమెరికా భూభాగమేనని, దానిని తమ దేశంలో మరో రాష్ట్రంగా గుర్తిస్తామని ట్రంప్ ఇప్పటికే ప్రకటనలు చేశారు. ఇవన్నీ ఒక ఎత్తయితే వాణిజ్య సుంకాలతో ప్రపంచానికి కంటిమీద కునుకు లేకుండా చేశారు. అలాగే వీసాల విషయంలోనూ, గ్రీన్ కార్డుల విషయంలోనూ నానా గడ్డీ కరుస్తున్నారు. అలాంట పుడు ట్రంప్ శాంతిదూత ఎప్పటికీ కాలేడు. అయితే హమాస్, ఇజ్రాయిల్ ఒప్పందం వల్ల శాంతి నెలకొంటే ప్రపంచానికి అంతకన్నా కావాల్సింది ఏమీ లేదు. వేలాదిగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. అందుకే శాంతి ప్రణాళిక అమలుకు హమాస్, ఇజ్రాయిల్ చేసుకున్న ఒప్పందాన్ని భారత్‌సహా పలు ప్రపంచ దేశాలు స్వాగతించాయి. ఇయు, బ్రిటన్, కెనడా, బ్రిటన్, న్యూజిలాండ్, ఇరాన్, ఇటలీ, లెబనాన్, రష్యా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్ సహా పలు దేశాలు ఈ ఒప్పందాన్ని స్వాగతిం చిన వాటిలో ఉన్నాయి. మారణకాండకు స్వస్తి చెప్పే చొరవను, కార్యాచరణను ఎల్లప్పుడూ స్వాగతిస్తామని ఇరాన్ పేర్కొంది. గాజాలో శాంతి స్థాపనకు ఇదొక విశిష్ట అవకాశమని ఇటలీ ప్రధాని మెలొని వ్యాఖ్యానిం చారు. శాశ్వత కాల్పుల విరమణ దిశగా ఈ తొలి ఒప్పందం ముందడుగు అని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ స్పందిస్తూ రాజకీయ పరిష్కారానికి ఈ శాంతి ప్రణాళిక మార్గం వేస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఒప్పందం కుదరడం ఆనందించదగ్గ విషయమే కానీ, ఈ ఒప్పందం అమలు ఎలా వుంటుందో చూడడమే చాలా కీలకమని రష్యా పేర్కొంది. ఈ ప్రయత్నాలకు కచ్చితంగా మద్దతిస్తామని క్రెమ్లిన్ తెలిపింది. తాజా పరిణామాలను సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ స్వాగతిస్తూ న్యాయమైన, సమగ్రమైన శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నాయి. ఈ మేరకు సౌదీ, యుఎఇ విదేశాంగ శాఖలు ప్రకటనలు జారీ చేశాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతిస్తూ ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల సంస్థ, గాజా ప్రజానీకా నికి మూడు మాసాలకు సరిపడా ఆహార నిల్వలు తమ వద్ద వున్నాయని తెలిపింది. బందీల విడుదల, గాజా ప్రజలకు మానవతా సాయం పెంపు వంటి చర్యలు ఊరట కలిగిస్తాయని, దీర్ఘకాలిక శాంతికి దోహదపడ తాయని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం నెతన్యాహూ బలమైన నాయకత్వానికి అద్దం పట్టిందని కొనియాడారు. తన రాజకీయ అవసరాల కోసం, పదవిని కాపాడుకోవడం కోసం చిన్నారులు, మహిళలుసహా 70 వేల మందికిపైగా పాలస్తీనియన్లను బలిగొన్న ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును ప్రధాని మోడీ ప్రశంసించడం గమనార్హం.ఇక్కడ ఒక విషయాన్ని ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. గాజాలో కాల్పుల విరమణ జరపాలని, తన వద్ద బందీలుగా ఉన్న వారిని హమాస్ తక్షణమే విడుదల చేయాలని, నిరాటంకంగా మానవతా సాయాన్ని అందిం చాలని కోరుతూ ఈ ఏడాది ప్రారంభంలో ప్రతిపాదించిన తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితిలో మూడో వంతు సభ్యులు సమర్థించగా, భారత్ గైర్హాజరైంది. ప్రత్యక్ష చర్చల ద్వారానే శాంతి నెలకొంటుందని అభిప్రాయపడింది. ఇకపోతే ఇజ్రాయిల్, హమాస్ ఆమోదించిన శాంతి ప్రణాళిక తొలి దశలో భాగంగా హమాస్ 20 మంది



బందీలను విడుదల చేస్తుంది. చనిపోయిన 27 మంది మృతదేహాలు కూడా అప్పగిస్తుంది. అటు ఇజ్రాయిల్ చెరలో ఉన్న రెండు వేల మంది పాలస్తీనా ఖైదీలను కూడా విడుదలచేశారు. ఇజ్రాయిల్ విదుదల చేయదగిన ఖైదీల జాబితాను ఇప్పటికే హమాస్ అందజేసింది. బలమైన, సుస్థిరమైన, దీర్ఘకాలిక శాంతి స్థాపన దిశలో తొలి చర్యగా ఇజ్రాయిల్ గాజా నుండి తన దళాలను ఉపసంహరించుకుంటుందన్నారు. మధ్యవర్తిత్వం నెరపిన ఖతార్, ఈజిప్ట్, టర్కీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం÷–ర కల్పించేందుకు కట్టుబడి వున్నామని హమాస్ పునరుద్ఘాటించింది. పాలస్తీనా వాసుల త్యాగాలు వృథా పోవని పేర్కొంది. మధ్యవర్తులకు, ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపింది. ఇది ఇజ్రాయిల్‌కు గొప్ప రోజని ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూ వ్యాఖ్యానించారు. ఒప్పందం కుదరడంలో కీలక పాత్ర పోషించిన ట్రంప్‌నకు ధన్యవాదాలు తెలిపారు. గాజాలో శాంతి ఒప్పందం కుదిర్చేందుకు అమెరికా, ఖతార్, ఈజిప్ట్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వ ప్రయత్నాలను ఐక్యరాజ్య సమితి (యుఎన్‌ఒ) ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కొనియాడారు. ఒప్పందాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ఐక్యరాజ్య సమితి మద్దతు ఇస్తుందని, మానవతా సాయాన్ని పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు. మొత్తంగా గాజాలో శాంతిని అందరూ కోరుకుంటున్నారు. గాజాను అడ్డం పెట్టుకుని ట్రంప్ మాత్రం నోబెల్ బహుమతి కోరుకుంటున్నారు.

## ములకల చెరువులో నకిలీ మద్యం కేసు

**విజయవాడ,**

:అన్నమయ్య జిల్లా ములకల చెరువులో నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ1గా ఉన్న విజయవాడకు చెందిన జనార్దన్‌రావును గన్నవరం ఎయిర్‌పోర్టులో ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దక్షిణాఫ్రికా నుంచి జనార్దన్ విజయవాడ వస్తున్నాడని తెలుసుకున్న పోలీసులు.. గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకొని అతడిని అదుపులోకి తీసుకున్నారు. విజయవాడకు చెందిన జనార్దన్‌రావు, అతని అనుచరుడు రాజు కలిసి ములకలచెరువు కనుగొండ ఆర్చి ప్రాంతంలో ఓ ఇంటిని అ÷–దదెకు తీసుకుని నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల దాడులు నిర్వహించి రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే.

## పెన్షన్ అంటూ..వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

**పెద్దపల్లి**

:తెలంగాణ వ్యాప్తంగా చైన్ స్నాచింగ్ కేసులు ఎక్కువవుతున్నాయి. ఒంటరిగా వెళ్తున్న మహిళలను, వృద్ధురాళ్లను టార్గెట్ గా చేసుకుని చైన్లు లాక్కెళ్ళుతున్నారు. కొందరు మాయమాటలు చెప్పి నమ్మించి బంగారు చైన్లు లాక్కెళ్తున్నారు. తాజాగా శుక్రవారం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ వృద్ధురాలిని పెన్షన్ వచ్చిందని నమ్మించి మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసు ఎత్తుకెళ్లాడు ఓ దుండగుడు. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా ధర్మారంలో చోటు చేసుకుంది. ధర్మారం మండల కేంద్రానికి చెందిన బుదారపు శంకరమ్మ(67) ఉదయం ధర్మారం మెయిన్ రోడ్డులో నడుచుకుంటూ వెళ్తుండగా ఓ వ్యక్తి వచ్చి పరిచయం చేసుకున్నాడు. నీకు రూ. 4000 రూపాయల పెన్షన్ మంజూరు అయ్యిందని ఫోటో అప్లోడ్ చేయాలని నమ్మించి వృద్ధురాలిని పక్కకు తీసుకెళ్లాడు. మెడలోని బంగారు పుస్తెల తాడు ఫోటోలో కనిపిస్తే పెన్షన్ రాదని చెప్పడంతో శంకరమ్మ తన పుస్తెల తాడు తీసి అతని చేతిలో పెట్టింది. దీంతో ఒక్కసారిగా సదరు వ్యక్తి బంగారు పుస్తెల తాడు తీసుకుని పరారయ్యాడు. దీంతో లబోదిబోమంటూ మోసపోయిన వృద్ధురాలు ధర్మారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు అక్కడ ఉన్న మొబైల్ షాపులోని సీసీ ఫుటేజీ ఆధారంగా దొంగ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ఈ నెల 23న జిల్లాస్థాయి యువజనోత్సవాలు

**విజయవాడ,**

యువతలో కళా నైపుణ్యం, జాతీయభావం పెంపొందించడంలో భాగంగా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న జిల్లాస్థాయి యువజనోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ కొత్తపేట కేబీఎన్ కళాశాలలో యువజనోత్సవాలు నిర్వహించనున్నామని.. 2025, సెప్టెంబర్ 1 నాటికి 5–29 ఏళ్ల వయసుకలిగిన, జిల్లాస్థానికత ఉన్న యువత పోటీల్లో పాల్గొనవచ్చున్నారు. వికసిత్ భారత్ జిల్లా స్థాయి – కల్చరల్ అండ్ ఇన్నొవేషన్ ట్రాక్ విభాగంలో ఫోక్ డ్యాన్స్, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, పాయెట్రీ, డిక్లమేషన్, ఇన్నొవేషన్ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఔత్సాహికులు ఈ నెల 22లోపు పేర్లు నమోదు చేసుకోవాలని లేదా వేదిక వద్ద 23వ తేదీ ఉదయం పేర్లను నమోదు చేసుకోవచ్చున్నారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి విజేతలు, జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. పూర్తి వివరాలకు 9949522694, 9032115987 నంబర్లలో కార్యాలయ పని వేళల్లో సంప్రదించవచ్చని యు.శ్రీనివాసరావు తెలిపారు.

## బిజెపి అభ్యర్థి..బిఆర్ఎస్సే

**హైదరాబాద్,**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఎన్నికల నగారా మోగడంతో అభ్యర్థుల ఎంపికపై రాజకీయ పార్టీల నేతలు, అధినేతలు కసరత్తు చేస్తున్నారు. ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును ఆ పార్టీ అధిష్టానం ఇప్పటికే ఖరారు చేసింది. ఇక బీఆర్ఎస్ పార్టీ మాత్రం దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతను బరిలో నిలిపింది. బీజేపీ సైతం అభ్యర్థిని ప్రకటించేందుకు సిద్దమవుతుంది. తాజాగా బీజేపీలో చోటు చేసుకుంటున్న వరుస పరిణామాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో.. బీజేపీ అభ్యర్థి బీఆర్ఎస్సే అంటూ ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. కారు గుర్తుకు ఓటు కమల పార్టీ బలోపేతానికే అంటూ హింట్ సైతం ఇచ్చారు. దిక్కుతోచని స్థితిలో బీజేపీ కార్యకర్తలు, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు అంటూ ఆయన ఎద్దేవా చేశారు. చివరగా బీజేపీ ఈక్వల్ టూ బీఆర్ఎస్ అంటూ ఇంగ్లీష్ అక్షరాలతో రాసుకొచ్చారు. చివరగా జూబ్లీహిల్స్ బై ఎలెక్షన్స్ అంటూ ట్యాగ్ చేశారు. కారు, కమలం గుర్తులు ఉన్న ఫోటోలను ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు.

## కళ్లు చెదిరేలా ఆస్తులు

**భోపాల్,**

మధ్యప్రదేశ్‌లో పదవీ విరమణ పొందిన ఓ ప్రభుత్వ ఇంజినీర్ సంపద చూసి అధికారులే అవాక్కయ్యారు. లోకాయుక్త అధికారులు ఆయన ఇళ్లల్లో సోదాలకు వెళ్లగా.. నోట్ల కట్టలు, కిలోల కొద్దీ బంగారం, వెండి లభించాయి. ఇక ఆయన ఫామ్‌హౌస్‌లో దొరికిన 17 టన్నుల తేనెను చూసి వారు ఆశ్చర్యపోయారు. భోపాల్‌లో ప్రజా పనుల విభాగంలో చీఫ్ ఇంజినీర్‌గా పనిచేసి రిటైర్ అయిన జీపీ మెహ్రా లగ్జరీ లైఫ్‌స్టైల్ చూసి అతా ముక్కున వేసేసుకున్నారు. ఓ అప్రకటిత ఆస్తుల వ్యవహారంలో తీగ లాగితే.. మెహ్రా బండారం బయటపడిందని ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో దర్యాప్తు చేస్తుండగా జీపీ మెహ్రా పేరు వినిపించింది. దీంతో అధికారులు ఆయనపై దృష్టిసారించారు. ఈ క్రమంలోనే భోపాల్, నర్మదాపురంలోని మెహ్రా నివాసాల్లో లోకాయుక్త అధికారులు తనిఖీలు చేపట్టారు. నలుగురు డీఎస్పీ ర్యాంక్ అధికారుల నేతృత్వంలో ఏకకాలంలో ఈ సోదాలు జరిగాయి. మణిపురంలోని మెహ్రా నివాసంలో అధికారులు 8.79లక్షల నగదు, రూ.50లక్షల విలువ చేసే ఆభరణాలు, రూ.56లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లను గుర్తించారు. ఇక, దనా పానీలో మెహ్రాకు ఓ లగ్జరీ అపార్ట్‌మెంట్ ఉంది. అందులో అధికారులు తనిఖీలు చేయగా.. భారీగా నోట్ల కట్టలు, రూ.3 కోట్ల విలువ చేసే రూ.2.6 కిలోల బంగారం, 5.5 కిలోల వెండిని గుర్తించినట్లు సదరు కథనం పేర్కొంది. నర్మదాపురంలో మెహ్రాకు చెందిన ఫామ్‌హౌస్‌కు వెళ్లగా కళ్లుచెదిరే ఆయన విలాసాలు చూసి అధికారులు కంగుతిన్నారు. ప్రైవేటు సామ్రాజ్యాన్ని తలపించేలా ఆ వ్యవసాయ క్షేత్రంలో 32 అధునాతన కాటేజీలు నిర్మాణ దశలో ఉన్నాయి. మరో ఏడు కాటేజీలను పూర్తిచేశారు. మధ్యలో చెరువు, గోశాల, ఆలయం, నాలుగు లగ్జరీ కార్లు కన్పించాయి. అన్నింటికంటే ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. ఆయన ఫామ్‌హౌస్ నుంచి 17 టన్నుల తేనెను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అనుమతి లేకుండా ఆయన తేనె సాగు చేస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఆయన ఆస్తుల లెక్కింపు కొనసాగుతోందని, మెహ్రా సంపద రూ.వందల కోట్లలో ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఆయన బ్యాంకు రికార్డులు, డిజిటల్ ౖ ÷ళ్లను ఫోరెన్సిక్ బృందాలు తనిఖీ చేస్తున్నాయి. మెహ్రా బినామీ పెట్టుబడుల పైనా అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను గట్టెక్కించాం

**ముంబై తరహాలో విశాఖ అభివృద్ధి**

**రైల్వే జోన్, గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులు**

**2028 నాటికి దేశంలో ఒక ప్రత్యేక సిటీగా వైజాగ్**

**15ఏళ్ల సిఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబుడులు రాలే**

**రూరల్, అర్బన్ పంచాయితీల ఏర్పాటుకు నిర్ణయం**

**కేబినేట్ భేటీలో మంత్రులతో సిఎం చంద్రబాబు వివరణ**

**అమరావతి,**

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకునేందుకు చాలా రకాలుగా ప్రయత్నాలు చేసామని సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే.. దానిని మూతపడకుండా చేయగలిగామని చెప్పారు. ఏపీ కేబినెట్ భేటీలో ఆయన మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌ను నష్టాల నుంచి బయటకు తీసుకుని రాగలిగామని పేర్కొన్నారు. వైజాగ్‌కు రైల్వే జోన్, గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులను తీసుకువచ్చామని పేర్కొన్నారు. 2028 నాటికి వైజాగ్ దేశంలో ఒక ప్రత్యేక సిటీగా ఉండబోతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటీ రంగంలో లక్షలాది ఉద్యోగాలు రాబోతున్నాయని పేర్కొన్నారు. వెస్ట్‌లో ముంబై తరహాలో ఈస్ట్‌లో విశాఖ అభివృద్ధి చెందబోతుందన్నారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఆర్సెలార్ మిత్తల్ ప్లాంట్‌కు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. విశాఖను ముంబై లాగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పంచాయితీ రాజ్‌లో పంచాయతీలు రేషనలైజేషన్ చేసి రూరల్, అర్బన్ పంచాయితీలుగా చేయాలని తెలిపారు. తన 15 ఏళ్ల సీఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబడులు రాలేదని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోమ్‌లో 4 లక్షల 70 వేల మంది ఆంధ్రాలో పని చేస్తున్నారని తెలిపారు. దీనిని 10 లక్షలకు పెంచాలని అధికారులకు చెప్పినట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, సెక్రటరీలకు చెప్పినప్పటికీ శాఖను నడిపించాల్సిన బాధ్యత మంత్రులదే అని తెలిపారు. శాఖలో పని చేయకపోతే వారిని పిలిచి మందలించాల్సింది మంత్రులే అని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయాల్సింది మంత్రులే కానీ అధికారులు కాదనే విషయం గుర్తు పెట్టుకోవాలని సీఎం చెప్పారు.అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గూగుల్ డేటా సెంటర్ మనకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్ద ఎత్తున రావడంపై పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఇదంతా విజినరీ సిఎం చంద్రబాబు వల్లనే సాధ్యం అయ్యిందన్నారు.

## రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

**విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు**

**ఓర్వకల్లులో రిలయన్స్ కన్జ్యూమర్ ప్రాజెక్టు**

**పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల నిర్మాణం**

**గేమ్ చేంజర్‌లా టూరిజం పాలసీ**

**కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి**

**అమరావతి,**

మొత్తం రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం జరిగింది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు, ఓర్వకల్లులో రిలయన్స్ కన్జ్యూమర్ ప్రాజెక్టుకు, పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల నిర్మాణ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. శ్రీశైలం ఆలయాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులు, సబ్సిడీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇలా కేబినెట్ కీలక నిర్ణయాలకు అమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంపై ఆయన మాట్లాడారు. క్యాబినెట్ రాష్ట్ర ఆర్థిక పురోగతికి, ఏఐ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఎస్ఐపీబీ మీటింగ్‌లో చర్చించిన నిర్ణయాలకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి స్పష్టం చేశారు. గడిచిన 15 నెలల కాలంలో రాష్ట్ర అభివ్రద్ధికి, ప్రజల శ్రేయస్సుకు అనేక పాలసీలు ఇచ్చామని కొలుసు పార్థసారథి తెలిపారు. వివిధ పాలసీలకు అనుగుణంగా ప్రోత్సాహకాలు ఇచ్చి రూ.1.17లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సుమారు 70 వేల ఉద్యోగాలు వచ్చేలా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే టాటా పవర్ రెన్యూవబుల్ లిమిటెడ్ ప్లాంటు, చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తోటపల్లి బ్యారేజి నుంచి 24 ఎంసీఎం నీటి ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. దీనితో పాటు ఎవాపరేషన్ లాసెస్‌కు కూడా నీటిని కేటాయించినట్లు తెలిపారు. రిలయన్స్ కన్సూమర్ ప్రాడెక్ట్‌ల కింద కర్నూలు జిల్లాలో రూ.758 కోట్లతో ఫ్యాక్టరీ నెలకొల్పడానికి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 500 మందికి ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. టూరిజం పాలసీ ఒక గేమ్ ఛేంజర్ అందుకే దానిపై కేబినెట్ ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పుకొచ్చారు. దానికోసం ప్రత్యేకమైన ల్యాండ్ పార్సిల్స్ ఏర్పాటు చేయలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.

## జిఎస్టీ సంస్కరణలతో వైద్యరంగంలో విప్లవం

**విజయవాడ,**

ముఖ్యమంత్రి చొరవతో అందుబాటులోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణల ఫలాలతో సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని.. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్‌తో సామాన్యుల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సూపర్ జీఎస్టీ 2.0తో వివిధ రంగాల్లో భారం తగ్గిందని.. జీవిత బీమాపై పాత రేటు 18 శాతం ఉంటే ఇప్పుడది సున్నా శాతం అయిందని, ఆరోగ్య–కుటుంబ బీమాలోనూ ఇదే రకమైన మినహాయింపు అందుబాటులోకి వచ్చిందన్నారు. గతంలో ప్రాణ రక్షక మందులపై జీఎస్టీ 12 శాతం ఉంటే ఇప్పుడది సున్నా శాతం అయిందన్నారు. వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ కిట్లుపై 12 శాతం ఉన్న పన్ను 5 శాతానికి తగ్గిందన్నారు. ఈ సంస్కరణలతో జరుగుతున్న మేలుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రులు, రైతు సేవా కేంద్రాలు, అంగన్వాడీలు, విద్యా సంస్థలు.. ఇలా ప్రతిచోటా అవగాహన కల్పిస్తున్నామన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ఆదా అయిన సొమ్ము ప్రజల జీవితాలకు కొత్త దిశను చూపిస్తాయని, ఈ డబ్బు పెట్టుబడి కోసం, చదువుకోసం, డిపాజిట్ల కోసం.. ఇలా వివిధ రకాలుగా సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. కొత్త జీఎస్టీ సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ. 8 వేల కోట్లు, జిల్లా ప్రజలకు దాదాపు రూ. 300 కోట్లు మేర ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇంత మంచి అవగాహన కార్యక్రమంలో భాగస్వాములైన జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ఆసుపత్రులు, డయాగ్నిస్టిక్ కేంద్రాలు.. ఇలా ప్రతిచోటా కొత్త జీఎస్టీ సంస్కరణలతో కలుగుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జీవిత, ఆరోగ్య బీమాలకు సంబంధించి అధిక ప్రయోజనాలు సామాన్యులకు చేరువవుతున్నాయన్నారు. జీవిత బీమాలో తక్కువ ప్రీమియంతో ఎక్కువ కవరేజ్ లభిస్తుందని, ఆరోగ్య కుటుంబ బీమాలో ప్రతి రెన్యువల్‌లోనూ 18 శాతం ఆదా అవుతుందని వివరించారు. చికిత్సా ఖర్చులు, పరీక్షల ఖర్చులూ తగ్గుతాయని వెల్లడించారు. సాధారణ మందులపై పాత జీఎస్టీ 12 శాతం ఉంటే ఇప్పుడది 5 శాతానికి తగ్గిందని, టెస్టింగ్ కిట్లుపై పాత జీఎస్టీ 12 శాతం ఉంటే ఇప్పుడది 5 శాతానికి తగ్గిందన్నారు. వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ రంగాల్లో జీఎస్టీ సంస్కరణలతో కలుగుతున్న ప్రయోజనాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

## నందగోకులం కొత్త ఎక్స్‌పీరియన్స్

**లైఫ్ స్కూల్‌కు చంద్రబాబు శ్రీకారం**

**సేవ్ ద బుల్ నినాదం ఆకట్టుకుంది**

**విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్ ప్రారంభం**

**పేద విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరు అద్భుతం**

**నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు నాయుడు**

నెల్లూరు, సమాజం వల్ల పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ సమాజానికి తిరిగి ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజం రుణం తీర్చుకోవాలని అన్నారు. నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ నేపథ్యంలో నందగోకులం లైఫ్ స్కూల్‌కు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. అనంతరం విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్‌ను సందర్శించారు. అలాగే.. విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్ట్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. నందగోకులంలో పశువుల పరిరక్షణ, లైఫ్ స్కూల్, ఇథనాల్ ప్లాంట్‌ను ప్రారంభించడం తనకు కొత్త ఎక్స్‌పీరియన్స్ అని చంద్రబాబు తెలిపారు. బొగ్గు, నీరు, సోలార్, గాలితో విద్యుత్ ఉత్పత్తి కాగా.. ప్రస్తుతం ఎద్దులతో విద్యుత్ ఉత్పత్తి చేయడం ఇదే తొలిసారి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2047 నాటికి ప్రపంచ దేశాల్లో భారత్ ప్రథమ స్థానంలో ఉంటుందన్న సీఎం.. అందులో ఏపీ నెంబర్ వన్‌గా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడుల అంశాన్నీ సీఎం ప్రస్తావించారు. విశ్వసముద్ర ప్రాజెక్టులను ప్రారంభించడం సంతోషంగా ఉంది. వినూత్న ప్రయోగాలతో మూడు ప్రాజెక్టులను నెలకొల్పారు. మన రాష్ట్రంలో ఒంగోలు జాతి ఎద్దులు కనుమరుగయ్యాయి. కానీ, బ్రెజిల్‌లో ఒంగోలు జాతి బ్రీడ్‌ను ప్రపంచానికి అందించే పరిస్థితికొచ్చారు. 'నందగోకులం –సేవ్ ది బుల్' కార్యక్రమం చాలా విశిష్టమైనది. పేద విద్యార్థులను తీసుకొచ్చి నందగోకులం–లైఫ్ స్కూల్‌లో శిక్షణ ఇస్తున్నారు. సాధారణ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## జస్‌ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత..

టీమిండియా పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా అరుదైన ఘనతను సాధించాడు. భారత క్రికెట్ చరిత్రలో మూడు ఫార్మాట్లలో టెస్టులు, వన్డేలు, టీ20లు 50కి పైగా మ్యాచ్‌లు ఆడిన ఏకైక పేస్ బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. అక్టోబర్ 10న భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య ప్రారంభమైన రెండో టెస్టు మ్యాచ్‌లో తుది జట్టులో చోటు దక్కించుకోవడం ద్వారా.. బుమ్రా ఈ ఘనతను అందుకున్నాడు. 31 ఏళ్ల బుమ్రా ఇప్పటివరకూ టీమిండియా తరుపున 50 టెస్టులు, 89 వన్డేలు, 75 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో 222 వికెట్లు, వన్డేల్లో 149 వికెట్లు, టీ20ల్లో 96 వికెట్లు సాధించాడు బుమ్రా. ఇక మూడు ఫార్మాట్లలో 50కి పైగా మ్యాచ్‌లు ఆడిన భారత ఆటగాళ్ల లిస్ట్‌లో దిగ్గజ ఆటగాళ్లు %మీ% ధోని, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్,







కేఎల్ రాహుల్‌లు.. బుమ్రా కన్నా ముందు ఉన్నారు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఫస్ట్ డే లంచ్ బ్రేక్‌కి టీమ్‌ఇండియా మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 94 పరుగులు చేసింది. క్రీజ్‌లో యశస్వి జైస్వాల్ (40), సాయి సుదర్శన్ (16) ఉన్నారు. అంతకముందు ఓపెనర్ కేఎల్ రాహుల్ 38 పరుగులు చేశాడు.



## ఐపీఎల్ వేలానికి నవంబరు 15వరకు గడువు

క్రికెట్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 ఏడాదికి గాను వేలం డిసెంబర్‌లో జరగనుంది. డిసెంబరు 13 లేదా 15 తేదీల్లో మినీ వేలం జరగనున్నట్లు బీసీసీఐ వర్గాల నుంచి సమాచారం లీక్ అయ్యింది. అయితే ఫ్రాంచైజీ ఓనర్లతో బీసీసీఐ చర్చించిన తర్వాత ఓ తేదీని ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఐపీఎల్ పాలకమండలి మాత్రం ఐపీఎల్ వేలానికి ఇంకా ముహూర్తం ఖరారు చేయలేదు. అయితే గత రెండు సీజన్లలో జరిగినట్లుగా వేలాన్ని విదేశాల్లో నిర్వహించే అవకాశం ఈసారి లేనట్టుగా తెలుస్తోంది. 2023లో దుబాయ్, 2024లో సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఈ ఐపీఎల్ వేలాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే 2026 ఏడాదికి గానూ, 2025లో మినీ వేలాన్ని స్వదేశంలోనే నిర్వహించాలని సమాలోచనలు చేస్తుంది భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ). ఈ క్రమంలో ఐపీఎల్ ఫ్రాంఛైజీలు తమకు కావాల్సిన ఆటగాళ్లను నవంబరు 15లోపు రిటైన్ చేసుకునేందుకు వెసులుబాటు కల్పించినట్లు సమాచారం. ఆ తేదీ నాటికి ప్రస్తుతం తమ దగ్గర





ఉన్న ఆటగాళ్ల వివరాలు, రిటైన్ ఆటగాళ్లు, వదిలేస్తున్న క్రికెటర్ల వివరాలను ఆ డెడ్‌లైన్ లోపల టీమ్ మేనేజ్‌మెంట్ బీసీసీఐకి సమర్పించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ మినహా మిగిలిన జట్లలో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. మినీ వేలంలోకి కొందరు ఆటగాళ్లు రానున్నారని విశ్వసనీయ సమాచారం. వారిలో దీపక్ హుడా, విజయ్ శంకర్, రాహుల్ త్రిపాఠి, శామ్ కరన్, సీఎస్కే ఆటగాడు డేవాన్ కాన్వే వంటి వారు ఉన్నారట. సీఎస్కే ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఆ జట్టు పర్స్ వాల్యూలో రూ. 9.75 కోట్లు జమ చేస్తారు. ఈ డబ్బుతో కొత్త వారిని కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఉంది. రాజస్థాన్ రాయల్స్ జట్టు నుంచి కెప్టెన్ సంజూ శాంసన్ తప్పుకుంటున్నారని సమాచారం. అలానే స్పిన్నర్లు వానిందు హసరంగా, మహీష్ తీక్షణ కూడా వేలంలోకి రానున్నారు. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి టి నటరాజన్, మిచెల్ స్టార్క్, ఆకాశ్ దీప్, మయాంక్ యాదవ్, డేవిడ్ మిల్లర్ వంటి వాళ్లని కూడా జట్టు వదులుకోనుంది. కానీ, వీటిపై ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు.

## క్వాలిఫయర్‌లో కువైట్‌ను చిత్తు చేసిన జపాన్

టీ20 క్రికెట్‌లో పెద్దగా పేరు లేని జపాన్ జట్టు ఒక అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. ఒమన్ వేదికగా జరిగిన ఐసీసీ టీ20 వరల్డ్ కప్ ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్స్‌లో భాగంగా గురువారం జరిగిన మ్యాచ్‌లో జపాన్ జట్టు కువైట్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడించి సంచలనం సృష్టించింది. ఈ చారిత్రక విజయంతో జపాన్ జట్టు సూపర్ సిక్స్ దశకు అర్హత సాధించింది. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ ఆసియా అండ్ ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్ 2025 టోర్నమెంట్‌లో భాగంగా అల్ అమెరాత్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో జపాన్ జట్టు, కువైట్‌పై ఐదు వికెట్ల తేడాతో చారిత్రక విజయాన్ని సాధించింది. ఈ విజయంతో జపాన్, అంతకుముందు నెగ్గిన నేపాల్ జట్లు ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే టోర్నమెంట్‌లో కీలకమైన సూపర్ సిక్స్ దశకు అర్హత సాధించాయి. మరోవైపు, తమ తొలి మ్యాచ్‌లో నేపాల్ చేతిలో 58 పరుగుల తేడాతో ఓటమి పాలైన కువైట్, ఈ ఓటమితో టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. మొదట బ్యాటింగ్ చేసిన కువైట్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. కువైట్ బ్యాటర్లలో అలీ జహీర్ 31 బంతుల్లో 41 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతనికి యాసిన్ పటేల్ (40), క్లింటో అంటో (34), మీట్ భావ్‌సర్ (29) గట్టి సపోర్ట్ ఇచ్చారు. అయితే, ఇతర కువైట్ బ్యాటర్లు సింగిల్ డిజిట్స్ దాటలేకపోయారు. జపాన్ బౌలర్లలో డెక్లాన్ సుజుకి-మెక్‌కాంబ్ అత్యంత ప్రభావవంతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు (3-22) పడగొట్టాడు. ఎస్. రవిచంద్రన్ రెండు వికెట్లు, అబ్దుల్ సమద్ ఒక వికెట్ తీసుకున్నారు. 178 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జపాన్ జట్టు అద్భుతంగా ఆడింది. ముఖ్యంగా ఈసామ్ రెహమాన్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. రెహమాన్ కేవలం 39 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 64 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఓపెనర్ కెండల్ ఫ్లెమింగ్ 19 బంతుల్లో 28 పరుగులు చేయగా, ఎస్. రవిచంద్రన్ (39), ఇబ్రహీం తకహాషి (15 బంతుల్లో 26 పరుగులు) తమ వంతు సహకారం అందించారు. చివరికి జపాన్ జట్టు 19.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 178 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. కువైట్ బౌలర్లలో మహమ్మద్ ఆఖిఫ్ ఫరూఖ్, యాసిన్ పటేల్, షిరాజ్ ఖాన్ తలో ఒక వికెట్ తీశారు. ఈ విజయంతో సూపర్ సిక్స్‌లోకి అడుగుపెట్టిన జపాన్ జట్టు, తమ గ్రూప్ స్టేజ్‌లో చివరి మ్యాచ్‌లో శుక్రవారం నేపాల్‌తో తలపడనుంది.

## డబుల్ సెంచరీ ముంగిట యశస్వి జైస్వాల్..

### తొలి టెస్ట్ సెంచరీ మిస్ చేసుకున్న సాయి సుదర్శన్

### అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా వెస్టిండీస్?తో రెండో టెస్టు

### 318-2స్కోర్?తో పటిష్ఠంగా టీమిండియా

అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా వెస్టిండీస్?తో జరుగుతున్న రెండో టెస్టులో తొలి రోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి భారత్ స్కోర్?తో 318-2 పటిష్ఠంగా ఉంది. క్రీజులో యశస్వీ జైస్వాల్ (173), శుభ్?మన్ గిల్ (20) ఉన్నారు. రెండో రోజు కూడా ఇదే జోరు కొనసాగితే భారత్?కు భారీ ఖాయం. వెస్టిండీస్ బౌలర్లలో వారికన్ రెండు వికెట్లు పడగొట్టాడు. టాస్ నెగ్గిన టీమ్ఇండియా బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు జైస్వాల్- కేఎల్ రాహుల్ శుభారంభం ఇచ్చారు. 58 పరుగుల వద్ద భారత్ తొలి వికెట్ కోల్పోయింది. రాహుల్ (38 పరుగులు)ను వారికన్ ఔట్ చేశాడు. ఆ తర్వాత వచ్చిన సాయి సుదర్శన్?తో జైస్వాల్ జతకట్టాడు. ఈ ఇద్దరూ అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పారు. విండీస్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ జట్టు స్కోర్? బోర్డును ముందుకు నడిపించారు. ఈ క్రమంలోనే జైస్వాల్ 145 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. అతడికిది టెస్టుల్లో 7వ శతకం. మరోవైపు సుదర్శన్ కూడా చక్కటి ఆటతో అలరించాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసి శతకం దిశగా సాగాడు. కానీ 87 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద సుదర్శన్?ను వారికన్ ఎల్?బీడబ్ల్యూగా పెవిలియన్?కు పంపాడు. దీంతో 2 వికెట్?కు 193 పరుగులు భారీ భాగస్వామ్యానికి తెర పడింది. టాస్ గెలిచిన గిల్.. ఏమాత్రం రెండో ఆలోచన లేకుండా బ్యాటింగ్ తీసుకున్నాడు. ఓపెనర్లు జైస్వాల్, కేఎల్ రాహుల్ (38) శుభారంభాన్నిచ్చారు. ముఖ్యంగా రాహుల్ కాస్త దూకుడుగా ఆడగా, జైస్వాల్ ఆరంభంలో కాస్త నెమ్మదిగా ఆడాడు. ఇక జోరు కొనసాగించిన రాహుల్.. వర్రీకన్ బౌలింగ్ లో స్టంపౌట్ అయ్యాడు. దీంతో 58 పరుగుల వద్ద తొలి వికెట్ ను కోల్పోయింది. ఈ దశలో వన్ డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ (165 బంతుల్లో 87, 12 ఫోర్లు)తో కలిసి జైస్వాల్ మరో వికెట్ పడకుండా లంచ్ విరామానికి వెళ్లారు. ఆ తర్వాత వీరిద్దరూ పర్యాటక బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. లంచ్ విరామం తర్వాత ఫిఫ్టీ పూర్తి చేసుకున్న జైస్వాల్.. సెంచరీ వైపు దూసుకెళ్లాడు. మరో ఎండ్ లో సాయి సుదర్శన కూడా ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేశాడు. వీరిద్దరూ చకచకా పరుగులు చేయడంతో స్కోరు బోర్డు కాస్త వేగంగానే సాగింది. ఈక్రమంలో కెరీర్ లో ఏడో సెంచరీని జైస్వాల్ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్ లో సెంచరీ వైపు దూసుకెళుతున్న సుదర్శన్ ను చక్కని బంతితో వర్రీకన్ ఎల్బీగా ఔట్ చేశాడు. దీంతో రెండో వికెట్ కు నమోదైన193 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఇక జైస్వాల్ మాత్రం జోరు కొనసాగిస్తూ 150 పరుగుల మార్కును కూడా చేరుకున్నాడు. మరో ఎండ్ లో గిల్ కూడా సాధికారికంగా బ్యాటింగ్ చేశాడు. వీరిద్దరూ అబేధ్యమైన మూడో వికెట్ కు 67 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇక పస లేని బౌలింగ్ తో వెస్టిండీస్ ఏమాత్రం ప్రమాదకరంగా కనిపించలేదు. కేవలం వర్రీకన్ మాత్రమే పిచ్ కు తగినట్లుగా బౌలింగ్ చేయగా, మిగతా వారు ఘోరంగా విఫలం అయ్యారని చెప్పుకోవచ్చు. సాయి సుదర్శన్ తన తొలి టెస్టు సెంచరీకి కేవలం 13 పరుగుల దూరంలో ఆగిపోయాడు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ వారికన్ వేసిన బంతిని అర్థం చేసుకోలేక





అతను ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. 87 పరుగుల వద్ద అవుట్ కావడంతో సుదర్శన్ చాలా నిరాశ చెందాడు. అయితే, ఇక్కడ ఒక ఆసక్తికరమైన ట్విస్ట్ ఉంది.. సుదర్శన్‌ను అవుట్ చేసింది, అంతకుముందు అతనికి లైఫ్ ఇచ్చిన ప్లేయరే. సాయి సుదర్శన్ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌తో కలిసి అద్భుతమైన పార్టనర్ షిప్ నెలకొల్పాడు. ఈ ఇద్దరు యంగ్ బ్యాటర్లు కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 193 పరుగులు జోడించారు. సుదర్శన్ తన బ్యాటింగ్‌తో ఆకట్టుకొని, తన టెస్ట్ కెరీర్‌లో రెండవ హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అతను కేవలం 87 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీ మార్క్‌ను చేరుకున్నాడు. ఈ భాగస్వామ్యం కారణంగా టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో పటిష్టమైన స్థితికి చేరుకుంది. సాయి సుదర్శన్ ఈ ఇన్నింగ్స్‌లో సెంచరీ చేయలేకపోయినా, అతని బ్యాటింగ్‌లో మెరుగైన టెక్నిక్ స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా, అతను హాఫ్ సెంచరీ మార్క్ చేరుకునే వరకు ఒక్క తప్పు షాట్ కూడా ఆడకుండా జాగ్రత్త పడ్డాడు. అహ్మదాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో విఫలమైన తర్వాత, సుదర్శన్ ఢిల్లీ టెస్టుకు ముందు తన బ్యాటింగ్ టెక్నిక్‌పై గట్టిగా పనిచేశాడు. అతని సీనియర్ కో ప్లేయర్ శుభ్‌మన్ గిల్ సుదర్శన్‌కు స్పెషల్ గా ట్రైనింగ్ ఇచ్చి, అతని టెక్నిక్‌ను మెరుగుపరచడంలో సహాయపడ్డాడు. గిల్ ఇచ్చిన ఈ విలువైన సలహా సుదర్శన్‌కు బాగా ఉపయోగపడింది. అందుకే ఈ మ్యాచ్‌లో అతను ఇంత అద్భుతమైన ఇన్నింగ్స్‌ను ఆడగలిగాడు.



# దళితుల ముసుగులో దగాకోరు రాజకీయాలు

## వైకాపా తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత









**చిత్తూరు,**

దళితులకు న్యాయం చేయలేని వైకాపా పెద్దలు వారి ముసుగులో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. దళితుల జోలికొస్తే తీవ్ర చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వెదురుకుప్పం మండలం దేవలంపేటలో ఇటీవల జరిగిన అంబేద్కర్ విగ్రహం కాల్చివేత ఘటన నేపథ్యంలో.. శనివారం ఆ ప్రదేశాన్ని మంత్రి పరిశీలించారు.ప్రజలు బుద్ధి చెప్పినా వైకాపా నేతల తీరు మారలేదు. నకిలీ మద్యం తయారీపై కఠిన చర్యలు తప్పవు. సొంత పార్టీ నేతలున్నా చర్యలకు వెనుకాడం. అక్రమాలకు పాల్పడిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. నకిలీ మద్యం తయారీలో భాగస్వాములందరిపై కేసులు పెడతాం. అందులోని సూత్రధారులనూ బయటపెడతాం. దీని వెనుక ఉన్న కుట్రలను ఛేదిస్తాం అనిత అని పేర్కొన్నారు. మాజీమంత్రి పేర్ని నాని మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మరీ పోలీసులను బెదిరించడం దారుణమని ఈ సందరభంగా మంత్రి అనిత అన్నారు. అతని చర్యలు పోలీసులను అవమానించేలా ఉన్నాయన్నారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో శనివారం హోం మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పేర్ని నానిపై చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వారికి నోటీసులిస్తామని, కేసులు పెడతామని హెచ్చరించారు.

# గాంధీపై అనుచిత వ్యాఖ్యలు

## నటుడు శ్రీకాంత్‌పై ఎమ్మెల్సీ ఫిర్యాదు

**హైదరాబాద్,**

జాతిపిత మహాత్మాగాంధీపై సినీ నటుడు శ్రీకాంత్ భరత్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో శ్రీకాంత్ భరత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ శనివారం బషీర్ బాగ్ సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బల్మూర్ వెంకట్ మీడియాతో మాట్లాడారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీకాంత్ భరత్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వాక్ స్వాతంత్రం పేరిట హద్దులు మీరి కొంతమంది మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. శ్రీకాంత్ భరత్ వ్యాఖ్యలపై సినీ ఇండస్ట్రీ పెద్దలు స్పందించాలని కోరారు. త్వరలో మా అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచుని కలిసి శ్రీకాంత్ భరత్ సభ్యత్వం రద్దు చేయాలని కోరుతామని పేర్కొన్నారు.

# వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

### ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి

### ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి

### జీఎస్టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం

### సాగు వ్యవయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ. 13లక్షల కోట్ల సబ్సిడీ

### ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ

**న్యూఢిల్లీ,**




దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు.




గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు.



వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే

న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణతో రైతులు, దేశం లోని గ్రామీణ రంగానికి మరింత



ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయం పై ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి.. ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని ప్రధాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలుచేస్తోందన్నారు. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోం దన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక






## రాజాసాబ్‌లో మాస్ లుక్‌లో ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించే సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్న సంగతి తెలిసిందే. కల్కి సూపర్ హిట్ తర్వాత చేతి నిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు మన డార్లింగ్. కాగా ఈ మూవీ లిస్ట్ లో రాజసాబ్ మూవీ పై భారీ అంచనాలు ఉన్నాయి. డైరెక్టర్ మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త లుక్ లో కనిపించనున్నారు. ఇప్పటికే చిత్ర బృందం కొన్ని పోస్టర్లు, గ్లింప్స్ విడుదల చేసి ఆసక్తిని పెంచింది. అయితే తాజాగా ప్రభాస్ కి సంబంధించిన ఓ కొత్త వీడియో ట్రెండింగ్ అవుతుంది. ఇందులో ప్రభాస్ మాస్ లుక్ లో తలపాగ.. రంగు రంగుల డ్రెస్సింగ్ తో స్టెప్ లేస్తు కనిపించారు. ప్రజంట్ ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది







## బాహుబలికి తొలుత నెగెటివ్ టాక్

### దిమ్మ తిరిగినంత పనైందన్న రాజమౌళి


బాహుబలి విడుదలయిన వెంటనే బ్యాడ్ టాక్ రావడంతో రాజమౌళి ఆధపడ్డారు. దీన్ని ఎలా తట్టుకోవాలన్న ఆలోచనలో పడిపోయారు. అయితే క్రమంగా పాజిటివ్ టాక్ రావడంతో పాటు చిత్రం భారీ హిట్ కొట్టింది. ఎస్.ఎస్.రాజమౌళి వలం పేరు మాత్రమే కాదు.. ఇదొక బ్రాండ్. ఆయన మేకింగ్, టేకింగ్‌తో భారతీయ సినిమా, ముఖ్యంగా తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తం చేశారు. ఇన్నేళ్ల సుదీర్ఘ సినీ కెరీర్‌లో ఆయన అపజయం అంటూ చూడలేదు. కానీ, తాను తీసిన ఓ సినిమా విడుదల సందర్భంగా వచ్చిన టాక్ విని నిరాశకు గురయ్యారట. ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని జక్కన్నే స్వయంగా



పంచుకున్నారు. బాహుబలి: ది బిగినింగ్' విడుదలైన రోజున వచ్చిన టాక్ విని చాలా నిరాశకు గురయ్యా. అది తొలి పాన్ ఇండియా ఫిల్మ్. తెలుగుతో సహా దక్షిణాది భాషలతో పాటు, ఉత్తరాదిలోనూ విడుదల చేశాం. అమెరికా, యూఏఈ సహా ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో తీసుకొచ్చాం. ఈ మూవీకి సంబంధించి మాకు ప్రధాన ఆదాయ వనరు తెలుగు రాష్ట్రాలే. ఇక్కడినుంచే ఎక్కువ కలెక్షన్లు వస్తాయని అనుకున్నాం. అమెరికా సహా ఇతర దేశాల్లో మూవీ బాగుందని టాక్ వినిపించింది. కానీ, తెలుగులో షో పడగానే నెగెటివ్ టాక్ బయటకు వచ్చింది. ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద ఫ్లాప్ మూవీ అని ప్రచారం జరిగింది. ఆ సమయంలో నేను చాలా బాధపడ్డా. ఎందుకంటే నన్ను నమ్మి నా నిర్మాతలు ప్రసాద్ దేవినేని, శోభు యార్లగడ్డ నాతో మూడేళ్ల పాటు ప్రయాణం ప్రయాణం చేయడమే కాదు, 'బాహుబలి'పై ఎంతో ఖర్చు చేశారు. వారిని ఎలా బయటకు తీసుకురావాలో నాకు అర్థం కాలేదు. ఆ తర్వాత నెమ్మదిగా పాజిటివ్ టాక్ మొదలై, 'బాహుబలి2'పై అంచనాలను పెంచింది అని రాజమౌళి చెప్పుకొచ్చారు. తాను నిత్య విద్యార్థినని ఎప్పుడూ ఏదోఒకటి నేర్చుకుంటూనే ఉంటానని ఆ సందర్భంగా పంచుకున్నారు. హాలీవుడ్ మేకర్స్ ప్రణాళిక, నిర్వహణ, పని ప్రదేశం, పని సమయం ఇవన్నీ తనకెంతో ఇష్టమని తెలిపారు. తన జీవితంలో ముగ్గురు వ్యక్తులు ఎప్పుడూ స్ఫూర్తి నింపుతారని అన్నారు.

## 500 కోట్ల క్లబ్‌లో కాంతారా

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మరో ఘనతను సొంతం చేసుకుంది. విడుదలైన 9 రోజుల్లోనే రూ.500 కోట్ల క్లబ్‌లో స్థానం సొంతం చేసుకుంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా సాధించిన వసూళ్లను తెలుపుతూ నిర్మాణసంస్థ తాజాగా పోస్టర్ విడుదల చేసింది. వరల్డ్ వైడ్‌గా రూ.509 కోట్లు సాధించినట్లు తెలిపింది. ఇప్పటికే పలు సినిమాల రికార్డులు తిరగరాసిన 'కాంతార 1'.. ఇప్పుడు 2025లో అత్యధిక వసూళ్లు సాధించిన రెండో సినిమాగా నిలిచింది. త్వరలోనే మొదటి స్థానంలోకి వెళ్లే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ ఏడాదిలో విడుదలైన 'ఛావా' రూ.600 కోట్లతో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల వరుసలో టాప్‌లో ఉంది. 'కాంతార 1' థియేటర్‌లలో హౌస్‌ఫుల్ బోర్డులతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. దీంతో ఈ రికార్డును మరికొన్ని రోజుల్లోనే బీట్ చేసి టాప్‌వన్‌లో నిలిచే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సినిమా విజయం సాధించడంతో రిషబ్ వరుస ఇంటర్వ్యూలతో దీన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇండస్ట్రీలో ఎంతోమంది టాలెంటెడ్ దర్శకులు ఉన్నారు. వారందరితో పోలిస్తే నేను చిన్న పిల్లాడిని. కానీ, వాళ్లందరూ కాంతారపై ప్రశంసలు కురిపిస్తుంటే ఆనందంగా ఉంది. ఈ విజయం నా బాధ్యతను రెట్టింపు చేసిందని చెప్పారు.




## వర్కింగ్ అవర్స్ కారణంగా భారీ ప్రాజెక్ట్‌లకు దూరం

కల్కి 2 నుంచి ఔట్ అయ్యాక దీపికా పడుకొణె ఏదో విషయంలో ఈ మధ్య వార్తల్లో ఉంటున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో చాలామంది హీరోలు 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారని అగ్ర కథానాయిక దీపికా పదుకొణె అన్నారు. వర్కింగ్ అవర్స్ కారణంగా ఆమె భారీ ప్రాజెక్ట్‌ల నుంచి వైదొలిగారని వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై ఎట్టకేలకు తాజాగా ఆమె స్పందించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఒక ఆత్మాభిమానం ఉన్న నటిగా నన్ను ఇబ్బందిపెట్టే వాటిని అంగీకరించను. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో చాలామంది సూపర్‌స్టార్‌లు, అగ్ర హీరోలు ఎన్నోఏళ్లుగా 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారు. ఇదేం రహస్యం కాదు. కానీ, ఇన్నేళ్లలో ఈ విషయం ఎప్పుడూ వార్తల్లో నిలవలేదు. ఇప్పుడు వాళ్ల పేర్లు చెబితే మొత్తం విషయం తప్పుదోవ పడుతుంది. అందుకే వాళ్ల పేర్లు చెప్పాలనుకోవడం లేదు. కానీ, చాలామంది హీరోలు 8 గంటలే పని చేస్తారని అందరికీ తెలిసిన విషయమే. అంతేకాదు.. వారిలో చాలామంది సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే షూటింగ్‌లలో పాల్గొంటారు. వారాంతాల్లో పని చేయరని తెలిపారు. న్యాయంగా పోరాటం చేస్తున్న కారణంగా మీరు ఇబ్బందిపడ్డారా అని అడిగిన ప్రశ్నకు దీపిక స్పందించారు. నేను దీన్ని చాలాసార్లు ఎదుర్కొన్నాను. ఇది కొత్తేం కాదు. దీన్ని ఎలా వెల్లడించాలో కూడా నాకు తెలియడం లేదు. ఎన్నో పోరాటాలను నిశ్శబ్దంగా ఎదుర్కొన్నాను. కానీ, కొన్ని కారణాల వల్ల అవి బహిరంగంగా మారతాయి. నేనెప్పుడూ దేనిపైనా స్పందించను. నిశ్శబ్దంగా యుద్ధాలను చేయడం మాత్రమే నాకు తెలుసు. అలా చేస్తేనే అది గౌరవంగా, హుందాగా ఉంటుంది' అని దీపిక సమాధానమిచ్చారు.



# చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ తనిఖీలు....



**మెదక్, అక్టోబర్ 11 (అక్షర కలం):-**




జిల్లాలో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుతున్న వైద్యసేవలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై



ఆరా తీశారు. పీహెచ్‌సీని తనిఖీ చేయడంతోపాటు అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. దవాఖాన లో ఓపి రిజిస్టర్ తనిఖీ చేశారు, రోజు ఎంత మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. గత నెలలో ఈ పల్లె దవాఖాన పరిధిలో ఎన్ని డెలివరీ లు అయ్యాయి, అవి ఏ ఆసుపత్రులలో అయ్యాయో అని ఆరా తీశారు.పల్లె దవాఖాన లో పరిశుభ్రంగా ఉంచుకోవడం , వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించడం లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా డిసిసి అధ్యక్షుడి ఎంపిక

## ఏఐసిసి మాజీ జనరల్ సెక్రటరీ బిశ్వరంజన్ మహంతి

## పార్టీ విధేయుడికి, సమన్వయంతో పనిచేసే వారికే డిసిసిగా అవకాశం

## జిల్లా అబ్జర్వర్ సంపత్ కుమార్

## గుమ్మల మోహన్ రెడ్డికి అవకాశం కల్పించాలని తీర్మానించిన పార్టీ శ్రేణులు

## డిసిసి కోసం పలువురు దరఖాస్తులు

## గుమ్మలకు మద్దతుగా వినతి పత్రాలు అందజేసిన పార్టీ శ్రేణులు




**నల్లగొండ, అక్టోబర్ 11( అక్షర కలం) ప్రతినిధి :**

డిసిసి అధ్యక్షుని ఎంపిక పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా నిర్వహించడం జరుగుతుందని ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ విశ్వరంజన్ మహంతి అన్నారు. డిసిసి అధ్యక్షుడు ఎంపికకు సంబంధించి శనివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో అబ్జర్వర్ సంపత్ కుమార్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య యుతంగా,పార్టీ నాయకులు, కార్యకర్త మనోభావాలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని డిసిసి అధ్యక్షుని నియామకం చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.అందులో భాగంగానే మొట్టమొదటగా నల్గొండ నియోజకవర్గంలో మొదటి సమావేశం నిర్వహించామని తెలిపారు.డిసిసి అధ్యక్షుడు నియామకం తర్వాత బ్లాక్,మండల, గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఎంపిక నిర్వహిస్తామని తెలిపారు.జిల్లాలో 10 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి డిసిసి అధ్యక్షుడు నియామకానికి సంబంధించి అందరి అభిప్రాయాలను తీసుకుంటామని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ దిశా నిర్దేశంతో పారదర్శకంగా డిసిసి అధ్యక్షుని ఎంపిక చేయడం స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఆలోచన కనుగొనంగా పార్టీకి అంకితభావంతో పనిచేసే వారిని,అందరినీ సమన్వయంతో పార్టీని ముందుకు నడిపించే వ్యక్తిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

రాజకీయ సమీకరణలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని దరఖాస్తులను ఏఐసిసికి అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎఐసిసి సెక్రటరీ, జిల్లా అబ్జర్వర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.........దేశ చరిత్రలో మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య యుతంగా, పారదర్శకంగా డిసిసి అధ్యక్షులను ఎంపిక చేస్తుందని అన్నారు.సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో డీసీసీ అధ్యక్షుల ఎంపికకు సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీలో ఎవరైనా డిసిసి అధ్యక్షుని కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. డిసిసి అభ్యర్థి ఎంపికకు సంబంధించి పార్టీ శ్రేణులు వ్యక్తిగతంగా కానీ,సమిష్టిగా కానీ తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చు అని తెలిపారు.లి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఇంట్లో కూర్చుని అభ్యర్థిని ఎంపిక చేస్తుందని ఎద్దేవ చేశారు. బిజెపిలో అమిత్ షా కనుసైగాతో అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాత్రం పారదర్శకంగా డిసిసి నియామకం జరుగుతుందని పేర్కొన్నారు. ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ దిశా, నిర్దేశ ప్రకారం ప్రజాస్వామ్య యుతంగా, పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు డిసిసి అధ్యక్షుని ఎన్నిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వ్యక్తికి, అందరినీ సమన్వయపరిచే వ్యక్తికి, అందరి అభిప్రాయాలను తీసుకొని డిసిసి అధ్యక్షుడిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేసిన వ్యక్తికి తప్పకుండా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డికి ఇవ్వాలని నియోజకవర్గ పార్టీ కార్యకర్తలంతా ఏకగ్రీవంగా విశ్వ రంజన్ మహంతి, సంపత్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు ఏకగ్రీవంగా తీర్మానం చేస్తామని తెలిపారు గుమ్మల మోహన్ రెడ్డికి డిసిసి పదవి ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, పలువురు పార్టీ నాయకుల తరపున మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు వారికి దరఖాస్తులు అందజేశారు వీరితో పాటు డిసిసి అధ్యక్ష పదవి కోసం పున్న కైలాస్ నేత, కొండేటి మల్లయ్య, దైద రవీందర్ దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కాల్వ సుజాత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి, నల్లగొండ మాజీ జడ్పిటిసిలు పాశం రామ్ రెడ్డి,వంగూరి లక్ష్మయ్య, టిపిసిసి నాయకులు ఇంతియాజ్ హుస్సేన్,కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, పున్నకైలాస నేత,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హాఫీజ్ ఖాన్, దైద రవీందర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ బొల్ల వెంకట్ రెడ్డి, దైద రవీందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజుతో పాటు మాజీ కౌన్సిలర్లు నియోజకవర్గంలోని వివిధ మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు,యువజన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లగొండ డిసిసి అధ్యక్షుడు పదవి కోసం వినతి పత్రం...



**నల్లగొండ అక్టోబర్ 11 (అక్షర కలం) ప్రతినిధి:**

నల్లగొండ డిసిసి అధ్యక్షుడు పదవి కోసం ఏఐసిసి మాజీ జనరల్ సెక్రెటరీ బిస్వరాజన్ మహంతి గారికి, జిల్లా అబ్జర్వర్ సంపత్ కుమార్ గారికి దరఖాస్తు అందజేస్తున్న నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నల్లగొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ

**సూర్యాపేట అక్టోబర్ 11 అక్షర కలం ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం రానున్నారు. దివంగత మాజీ మంత్రి తుంగతుర్తి, సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా సంతాప సభలో సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం పాల్గొననున్నారు. తుంగతుర్తి లోని స్థానిక జాతీయ రహదారి 365 వద్ద గల స్టేడియంలో సంతాప సభ జరగనున్నది. ఈ సందర్భంగా శనివారం సూర్యాపేట ఎస్పి నరసింహ సంతాప సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ మాజీమంత్రి రామ్ రెడ్డి 11వ రోజు పురస్కరించుకొని ఆదివారం సంతాప సభ తుంగతుర్తి హెడ్ క్వార్టర్ లో నిర్వహించనున్నారని ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక శాసనసభ్యులు మందుల సామీలు ఇతర క్యాబినెట్ మినిస్టర్లు రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు రానున్నారని ఆయన తెలియజేశారు. ఈ సంతాప సభకు అభిమానులు దాదాపు 50 వేల మంది రానున్నారని అంచనా వేస్తున్నామని దానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారని ఎస్పీ తెలియజేశారు. ఈ సంతాప సభకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని



అన్నారు. నాయకులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించామని తెలియజేశారు. ఆయనతోపాటు దివంగత మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, గుడిపాటి నరసయ్య,సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, గుడిపాటి సైదులు, పోతు భాస్కర్, డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్, ఆర్డిఓ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన కార్యక్రమంలో నర్వ మండల రైతు కిసాన్ సెల్ అధ్యక్షులు రాజారెడ్డి.

**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్,11.**



నర్వ. మండలనికి చెందిన కిసాన్ సెల్ అధ్యక్షులు బి రాజారెడ్డి ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. మరియు 2025-26 నుండి ఆరు సంవత్సరాల కాలానికి ఆమోదించింన.ఈ పథకం ద్వారా100 వ్యవసాయ జిల్లాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా చేపట్టనున్నారు.ఈ పథకం నీతి ఆయోగ్ 'ఆకాంక్ష జిల్లాల' కార్యక్రమం నుంచి ప్రేరణ పొందింది,అయితే ఇది ప్రత్యేకంగా వ్యవసాయం,దాని అనుబంధ రంగాలపై దృష్టి సాధిస్తూ.కేంద్ర మంత్రివర్గం శనివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమానికి నర్వ మండల కిసాన్ సేల్ అధ్యక్షులు బి రాజారెడ్డి తో పాటు పలువురు రైతులు ఈ కార్యక్రమానికిహాజరయ్యారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా రాధారాపు మల్లేశం

వలిగొండ అక్టోబర్ 11 అక్షరకలం:తెలంగాణ బిల్డింగ్ ఆదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ (%జఔఖీ×%) భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా వలిగొండ మండలం మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన రాధారపు మల్లేశం ఎన్నికయ్యారు.ఈనెల 8,9 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ ఆదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ 4వ రాష్ట్ర మహాసభల్లో మండల పరిధిలోని మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన రాధారపు మల్లేశం రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.ఆయన ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారిగా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై భవిష్యత్తు పోరాటాలను నిర్మించాలని,మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు.వెల్ఫేర్ బోర్డు పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే జీవో 12 ను సవరించి బోర్డు ద్వారా అందించాలని డిమాండ్ చేశారు.లేబర్ కోట్లను రద్దు చేయాలని 1996 కేంద్ర చట్టం 1998 చట్టం 1979 వలస కార్మికుల చట్టాలను రక్షించాలని,భవన నిర్మాణరంగా కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, పని ప్రదేశంలో మహిళా కార్మికులపై జరుగుతున్న దాడులు అరికట్టి రక్షణ కల్పించాలని కోరారు.వెల్ఫేర్ బోర్డులో జరుగుతున్న నిధుల దుర్వినియోగంపైన సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో మండలంలో భవన నిర్మాణ కార్మికులందరినీ ఐక్యం చేసి వారి సమస్యలపై పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు.



# పత్తి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11,**



నారాయణపేట జిల్లాలోని దామరగిద్ద మండల పరిధిలోని దామరగిద్ద శివారులో గల రైతుల పొలాలను సిపిఎం బృందం పరిశీలించింది ఇటీవల కాలంలో పత్తి పంట వైరస్ సోకి నష్టపోవడం వల్ల ఆశించిన పంట రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా చేతికి అన్య పరిస్థితిలో లేదని రైతులు సిపిఎం బృంద%శీ% దృష్టికి తీసుకువచ్చారు. ఎకరానికి 20నుండి 25వెయ్యిల రూపాయలు పెట్టుబడి అయినప్పటికీ పంట పూతకాత దశలో అధిక వర్షాలు పడటం వల్ల వైరస్ సోకి ఆశించిన పంట చేతికి రావడం కష్టమైందని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు గోపాల్ మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయంలో అధిక వర్షాలు పడడం వల్ల రైతులకు అపార నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో పత్తి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేసి ఎకరానికి 30 వేల రూపాయల పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ స్పందించకపోతే రైతులను కూడా గట్టి ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్ నాయకులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బహిర్భూమికి వెళ్లి బావిలో పడ్డ చిన్నారుల మృతి

**మహబుబాబాద్,**

: జిల్లాలోని కొత్తగూడ మండలం ఎంచగూడెంలో విషాదం చోటుచేసుకుంది. దసరా పండుగ కోసమని ఇటీవలే ఎంచగూడెం గ్రామానికి ఇటికాల నర్సయ్య, స్వాతి దంపతుల కుమారుడు రితిక్, నర్సయ్య సోదరి అనిత, శ్రీనివాస్ దంపతుల కుమారుడు జతిన్ అమ్మమ్మ ఇంటికి వచ్చారు. అయితే వీరి బంధువు ఒకరు చనిపోవడంతో.. కుటుంబ సభ్యులందరూ వేరే గ్రామానికి వెళ్లారు. ఇంటి వద్ద ఉన్న రితిక్, జతిన్ కలిసి.. గ్రామ శివార్లలో ఉన్న వ్యవసాయ బావి వద్దకు బహిర్భుమికి వెళ్లారు. ఇద్దరు కూడా ప్రమాదవశాత్తు బావిలో పడి ప్రాణాలు కోల్పోయారు. బావిలో తేలియాడుతున్న పిల్లలను చూసి స్థానికులు అప్రమత్తమయ్యారు. పోలీసులకు సమాచారం అందించారు. కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ తన బృందంతో ఘటనాస్థలానికి చేరుకుని రితిక్, జతిన్ మృతదేహాలను బావిలో నుంచి బయటకు తీశారు. ఇద్దరు పిల్లలు చనిపోవడంతో వారి తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## 14న బిసి కులాల బంద్

బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ సంఘాల నాయకుడు ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అందరూ కలిసి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు, కుల సంఘాలు బంద్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక కోర్టులు జోక్యం చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. బీసీ సంఘాలు ఇప్పటికే పెద్ద ఎత్తున రౌండ్ టేబుల్ సమావేశం, నిరసనలు, ధర్నాలు చేస్తున్నారని ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు.

## ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో ఓట్ చోరీ సంతకాల కార్యక్రమం పై కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మంత్రి తుమ్మల



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

రాజ్యాంగ విరుద్ధంగా బీజేపీ చేస్తున్న వికృత చేష్టలకు నిరసనగా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీ నిరసనలుమోడీ అండ్ అమిత్ షా దొంగ ఓట్లతోనే అధికారంలోకి వచ్చారుభారత ప్రజల ఆత్మ గౌరవం కాపాడాలంటే ఉద్యమ రూపంలో వెళ్లాలని రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకున్నారు.ఏ ఐ సీసీ.. పిసిసి ఆదేశాల మేరకు ఖమ్మం నియోజక వర్గ వ్యాప్తంగా ఇంటింటికి వెళ్లి ఓట్ చోరీ సంతకాలు కార్యక్రమం చేపట్టాలిమనకు నచ్చిన వారిని ఎన్నికల్లో ఎన్నుకోవాలంటే రాజ్యాంగ సంస్థలను కాపాడుకోవాలిసీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అబివృద్ధి సంక్షేమ పథకాలతో తెలంగాణ ప్రగతి బాటలో ఉందిబీసీ రిజర్వేషన్ పై సీఎం రేవంత్ పట్టుదలగా ఉన్నారుబీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాహుల్ గాంధీ ఉక్కు సంకల్పంతో ఉన్నారుఓట్ చోరీ సంతకాలు కార్యక్రమం ప్రజా ఉద్యమంలా.సాగాలి

## కాలుష్య నియంత్రణ మండలి అధికారులను అడ్డుకున్న రైతులు

### నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్



చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి



కాలుష్య నియంత్రణ మండలి అధికారుల అలసత్వం తో అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడమే కాకుండా మూగ జీవాల మృత్యు వాతకు కారణం అయ్యారని చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామ రైతులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పిట్టంపల్లి గ్రామ పరిసర ప్రాంతాలలో గత మూడు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు నిర్మానుష ప్రదేశంలో రసాయనిక పౌడర్ ను బస్తాలలో వదిలి వెళ్లడంతో అది తిన్న కొన్ని మూగ జీవాలు మృత్యువాత పడ్డాయి. మరి కొన్ని జీవాలు అశ్వస్థతకు గురి అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న కాలుష్య నియంత్రణ మండలి అధికారులు శుక్రవారం రోజున నిర్మానుస్య ప్రదేశంలో పోసిన కెమికల్ పౌడర్ నీ గుట్టు చప్పుడు కాకుండా టిప్పర్ లో తరలిస్తూ ఉండగా గమనించిన స్థానిక రైతులు, ప్రజలు రసాయనాలతో కూడిన టిప్పర్ ను అడ్డుకున్నారు. కెమికల్ పౌడర్ ను బహిరంగ ప్రదేశాలలో పారవేసిన కంపెనీలపై చర్యలు తీసుకోకుండా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు గుట్టుచప్పుడు కాకుండా రసాయనాలను తరలిస్తూ ఉండడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. పిట్టంపల్లి గ్రామ పరిసర ప్రాంతాలలో ఉన్న ఫార్మా కంపెనీల ధాటికి నిత్యం ఏదో ఒక నష్టం జరుగుతున్నప్పటికీ కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని, ఫార్మా పరిశ్రమల వల్ల రైతులు ప్రజలు ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఓవైపు వెలిమినేడు , పిట్ట0పల్లి , గ్రామాల్లో రోజు ,రోజుకు ఫార్మా కంపెనీలు విస్తరణ చేస్తున్న సంబంధిత అధికారులు వాటిపై నిఘా ఏర్పాటు చెయ్యకపోవడం వల్లనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. పిట్టంపల్లి గ్రామ శివారులో వదిలేసిన రసానిక బస్తాలను గుట్టుచప్పుడు కాకుండా తీసుకు వెళుతున్న కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు రైతులకు మధ్య గట్టిగా వాగ్వాదం జరిగింది. బహిరంగ ప్రదేశాలలో వదిలేసిన రసాయనాలను తిని మృత్యువాత పడ్డ గొర్రెలకు నష్టపరిహారం చెల్లించకుండా కెమికల్ పౌడర్ ను రాత్రి పూట గుట్టుచప్పుడు కాకుండా తరలించేది లేదని అధికారులను అడ్డుకున్నారు. దాంతో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు స్థానిక చిట్యాల పోలీసులకు సమాచారం ఇవ్వటంతో చిట్యాల పోలీసులు. రైతులకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు ఏది ఏమైనా నష్టపోయిన రైతుకు పరిహారం చెల్లించాలని రైతులు స్థానిక ప్రజలు కాలుష్య నియంత్రణ మండలి అధికారులను డిమాండ్ చేశారు.

## యోగ నిత్య జీవితంలో యోగ ఒక భాగం అవ్వాలి

చిట్యాల : అక్షర కలం ప్రతినిధి

ప్రతిరోజూ యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ యోగ టీచర్ పల్లపు బుద్ధుడు అన్నారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని బీసీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులతో ఆయన శనివారం రోజున యోగాసనాలు, మెడిటేషన్ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వాటి ప్రాముఖ్యత విద్యార్థులకు తెలియజేశారు. ఈసందర్భంగా బుద్ధుడు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ యోగ మరియు ధ్యానం (మెడిటేషన్) ను తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగతో శరీరం ఆరోగ్యవంతంగా, ధ్యానంతో మనస్సు ప్రశాంతంగా మారుతుందన్నారు. విద్యార్థులు చదువుల్లో రాణించడంతో పాటు అవసరమైన ఆత్మబలం, ఆనందానికి మూలం అని అన్నారు. ఈకార్యక్రమానికి సహకరించిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ కంభంపాటి ప్రసాద్, ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్ మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, స్వామి, శివ, లక్ష్మణ్, రాము హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# “పర్ణశాలల పండుగ” 4వ మహోత్సవము

- “యాషువ మెస్సీయ” (క్రీస్తు) జన్మదినమే ‘పర్ణశాలల పండుగ’
- బైబిల్ గ్రంధంలో ‘పర్ణశాలల పండుగ’ గూర్చి 359 సార్లు వ్రాయబడినది
- ప్రవక్తలు, మెస్సీయ (యేసుక్రీస్తు), శిష్యులు, అపోస్తులులు ‘పర్ణశాలల పండుగ’ను ఆచరించారు
- బైబిల్ గ్రంధాన్ని పరిశుద్ధంగా ఆచరించే జనులందరూ ‘పర్ణశాలల పండుగ’ను తప్పక ఆచరించాలి
- యావె సమాజ ప్రార్ధన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: లోక పాప పరిహారార్థమై, పాపులను రక్షించుటకొరకే యాషువ మెస్సీయ (యేసుక్రీస్తు) ఈ లోకములో జన్మించెను. ఆయన జన్మదినమే “పర్ణశాలల పండుగ” ఇది వెయ్యేండ్ల మహోత్సవము అని యావె సమాజ ప్రార్ధన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ అన్నారు. యాషువ మెస్సీయ జన్మదినాన్ని పురస్కరించుకుని 8 రోజుల పర్ణశాలల మహోత్సవాలలో భాగంగా ఖమ్మం నగరంలోని రమణగుట్టలో యావె సమాజ ప్రార్థనా మందిరంలో “4వ రోజు పర్ణశాలల పండుగ” మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ రత్నపాల్ లు మాట్లాడుతూ.. పాప పరిహారార్థమై మానవులు చేసిన పాపాలను తొలగించి, సత్యమును గూర్చి సాక్ష్య మిచ్చుటకే యాషువ మెస్సీయ ఈ లోకములో జన్మించెనని తెలిపారు. ఆయన జన్మదినాన్ని గుర్తుచేసుకొని ఆచరించడమే “పర్ణశాలల పండుగ పరమార్ధం” అన్నారు. నమ్మినవారు ధన్యులు. వారిదే పరలోక రాజ్యం అన్నారు. ఈ పర్ణశాలల పండుగ గూర్చి పరిశుద్ధ గ్రంథంలోని బైబిల్ క్యాలెండర్ 7వ నెల ఏతనీము 15వ తేదీన పుట్టాడని, దానినే పర్ణశాలల పండుగ అంటారని తెలిపారు. బైబిలంతటిలో ప్రవక్తలు, యాషువ మెస్సీయ, శిష్యులు, అపోస్తులలుతో పాటు బైబిల్ జ్ఞానమెరిగిన ఈ లోక జనులు పండుగను అనుసరిస్తూ ఆచరిస్తున్నారని పేర్కొన్నారు. ఇది 8 దినముల ఉత్సవముతో కూడిన పర్ణశాలల పండుగని, ఇది ఎలోహిం ప్రజలైన ఇశ్రాయేలీయుల ఆచారమన్నారు. పర్ణశాలల పండుగ గూర్చి బైబిల్ అంతటిలో 359 సార్లు గొప్పగా వ్రాయబడిందని, ఇది సెప్టెంబర్–అక్టోబర్లో వచ్చే పౌర్ణమికి దగ్గరగా ఉంటుందని తెలిపారు. పర్ణశాలల మహోత్సవాలలో ధర్మశాస్త్రములోని 613 ఆజ్ఞలను 8 రోజులలో ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన గొప్ప పండుగన్నారు. బైబిల్ పండుగలు, (సబ్బాత్) విశ్రాంతిదినం, నెలపొడుపు దినం, ధర్మశాస్త్రమును అనుసరించేవారే పరలోక రాజ్యానికి వారసులని స్పష్టం చేశారు. ధర్మశాస్త్రము కొట్టివేయబడలేదు, సబ్బాత్ నిజమైన ఆరాధన అని తెలియజేశారు. 1యోహాను 3:4 ప్రకారం ‘ధర్మశాస్త్రము(ఆజ్ఞ) అతిక్రమమే పాపము. పాపము వలన వచ్చు జీతం మరణము’ అన్నారు. ధర్మశాస్త్రమును అనుసరించే ఈ పండుగను ఆచరించాలన్నారు. పర్ణశాలల పండుగ(సుక్కోతు) పాత నిబంధన లేవియాకాండం 23:34, అలాగే జెకర్యా 14:18 ప్రకారం పర్ణశాల పండుగ ఆచరించుటకై రాని అన్యజనులకు, తాను నియమించిన తెగులుతో యావె వారిని మొత్తును అన్నారు. కొత్త నిబంధన మోహాను 7:2,8, ప్రకటన 1:3, 22:14లో పర్ణశాల పండుగ గురించి వ్రాయబడిందన్నారు. పరలోక రాజ్యం చాలా దగ్గరగా ఉందని దానికోసం సిద్ధపడాలన్నారు. కానీ కొందరు బైబిల్ లో లేని పండుగలు, దినాలు, సంఘాలను సృష్టించి, మానవ కల్పిత ఆచారాలను గ్రహించక అబద్దబోదను ఆచరిస్తున్నారని, ప్రకటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ ను ప్రామాణికంగా తీసుకొని హీబ్రు, గ్రీకు, ఆంగ్లం, తెలుగు భాషలు, చరిత్ర పుస్తకాలలో శాస్త్రీయంగా, క్షేత్రస్థాయిలో, నిశిత పరిశీలన చేసి భయభక్తులతో ‘సత్యమైన వాక్యాన్ని’ గ్రహించి ఆచరించాలని విజ్ఞప్తి చేశారు. పండుగలో విశ్వాసులు, యువకులు, చిన్నారులు భక్తి శ్రద్దలతో పాటలు పాడి పరమతండ్రిని కొనియాడారు. అనంతరం సువార్త సహకారులు, సంఘ పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ పర్ణశాలల పండుగ మహోత్సవంలో మోదుగు మోసే, బాసిపొంగు ప్రసాద్, అంబోజి ఐజక్, కొరకొప్పుల డేవిడ్, వంగూరి ఏలీయా, జిల్లా యోసేపు, జితేందర్, మోదుగు హానోకు, కొరకొప్పుల సునీత, జిల్లా ఉమారాణి, రూతు, స్వరూప, సుజాత, ప్రభావతి, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్‌పై హాస్పిటల్ సూర్యాపేటలో మూడు క్లిష్ట శస్త్రచికిత్సలు విజయవంతం







సూర్యాపేట: అక్టోబర్ 11 అక్షర కలం :

హెల్త్‌పై హాస్పిటల్‌లో ఇటీవల మూడు వృద్ధ పేషెంట్లకు జరిగిన క్లిష్టమైన తుంటి ఎముక శస్త్రచికిత్సలు విజయవంతమయ్యాయి. వయసు, షుగర్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి అనేక సమస్యలున్న ఈ కేసులు డాక్టర్ల సమన్వయంతో సక్సెస్ కావడం విశేషం. మొగుళ్ల ముత్తయ్య (95 సంవత్సరాలు) %–% శాలిగౌరారం, నల్గొండ జిల్లా

నిర్ధారణ: కుడి తుంటి ఫ్రాక్చర్

పరిస్థితి: రెండు సంవత్సరాల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఇప్పటివరకు రక్తం పలుచగా చేసే మందులు (ఎకస్ప్రిన్ , క్లోపిడోగ్రీల్ ) వాడుతున్నారు.

సవాళ్లు: బ్లడ్ కోగ్యులేషన్ ఫ్యాక్టర్లు అసాధారణంగా ఉండటంతో (రక్తం కట్టడానికి ఎక్కువ సమయం పడటం) వెంటనే సర్జరీ సాధ్యం కాలేదు.

చర్యలు: 5 రోజుల పాటు చికిత్స ఇచ్చి బ్లడ్ కోగ్యులేషన్ స్థిరపరిచి, కుడి తుంటి బాల్ రీప్లేస్‌మెంట్ సర్జరీ విజయవంతంగా చేశారు.

ఫలితం: 95 ఏళ్ల వయసులో ఈ సర్జరీ సక్సెస్ అవ్వడం అరుదైన విషయం. హెల్త్‌పై హాస్పిటల్ వైద్యుల బృందం చేసిన కృషికి పేషెంట్ కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

మామిడి లింగయ్య (70 సంవత్సరాలు) %–% ఇమాంపేట, సూర్యాపేట జిల్లా

నిర్ధారణ: ఎడమ తుంటి ఫ్రాక్చర్

పరిస్థితి: షుగర్, హై బీపీ, బ్రెయిన్ స్ట్రోక్ వంటి పాత సమస్యలతో బాధపడుతూ, మందులు రెగ్యులర్‌గా తీసుకోలేదు.

సంఘటన: అకస్మాత్తుగా కళ్లు తిరిగి పడిపోయి తుంటి ఎముక విరిగింది.

చర్యలు: బ్రెయిన్‌లో మళ్లీ ఇష్యూ గుర్తించి ట్రీట్మెంట్ ఇచ్చి, రిస్క్ తీసుకుని శస్త్రచికిత్స విజయవంతంగా చేశారు.

పగడాల రోషమ్మ (70 సంవత్సరాలు) %–% నసీంపేట, సూర్యాపేట జిల్లా

నిర్ధారణ: కుడి తుంటి ఫ్రాక్చర్

పరిస్థితి: ఆర్ బి ఎస్ 502 ఎం జి /%ఎశ్రీ%, బీపీ కూడా అసాధారణం.

చర్యలు: ఇన్సులిన్ ద్వారా షుగర్ స్థిరపరిచి, మందులతో బీపీ కంట్రోల్ చేసి, తర్వాత రైట్ హిప్ సర్జరీ విజయవంతంగా నిర్వహించారు.

సంయుక్త వైద్య బృందం కృషి

ఈ మూడు పేషెంట్లు వయసు, అనుబంధ వ్యాధులు, మరియు క్లిష్టమైన ఫ్రాక్చర్ల కారణంగా మేజర్ రిస్క్ కేసులుగా పరిగణించబడ్డాయి.

హెల్త్‌పై హాస్పిటల్ ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, అనస్థీషియా, న్యూరో, కార్డియో విభాగాల వైద్యుల సమన్వయంతో ఈ సర్జరీలు విజయవంతమయ్యాయి.

ఆరోగ్యశ్రీ పథకం పరిధిలో ఈ శస్త్రచికిత్సలు నిర్వహించబడ్డాయి.

హెల్త్‌పై హాస్పిటల్, సూర్యాపేట

వైద్య బృందం నైపుణ్యం – సంతృప్తికరమైన ఫలితం.

## రాష్ట్రంలో అంతటా కల్తీమయం

### విద్యాంధ్ర కాస్తా మద్యాంధ్రగా మార్పు

### మహిళలంటే కూటమి నేతలకు గౌరవం లేదు

### వైకాపా మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి



విశాఖపట్టణం,

రాష్ట్రంలో ఉన్నది కూటమి ప్రభుత్వం కాదని.. కల్తీ ప్రభుత్వమని వైయస్సార్‌పీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైసిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పిల్లలకిచ్చే తాగునీరు మొదలు భోజనం, ఆసుపత్రిలో మందులు, మద్యం సహా అంతా కూటమి పాలనలో కల్తీమయమైందని మండిపడ్డారు. నాడు వైయస్.జగన్ హయాంలో విద్యాంధ్రగా ఉన్న ఏపీ చంద్రబాబు పాలనలో మధ్యాంధ్రగా మారిందని ఆక్షేపించారు. కల్తీ ప్రభుత్వం తీరు ప్రజలకు అర్థమైందని.. ప్రజా కోర్టులో కూటమి నేతలకు తగిన శిక్ష ఖాయమని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వానికి మహిళలంటే ఏ కోశాన గౌరవం లేకపోగా? చంద్రబాబునాయుడికి, టిడిపి నేతలకు మహిళల మాన ప్రాణాలంటే కూడా లెక్కలేదు. తమ ముడుపులు కోసం ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కల్తీమద్యం కుంభకోణమే ఇందుకు నిదర్శనం. దేశంలోనే అతిపెద్ద కల్తీమద్యం కుంభకోణం కూటమి ప్రభుత్వ హయాంలోనే పట్టుబడింది. ఈ కుంభకోణంలో సూత్రధారులు, పాత్రధారులు కూడా టీడీపీ నేతలేనని సాక్షాత్తూ ఎక్సైజ్ శాఖ అధికారులే చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులే ఊరూరా కల్తీ మద్యం సరఫరా చేస్తున్నారు. అలాంటి దుస్థితి రాష్ట్ర ప్రజలకు వచ్చింది. టీడీపీ నేతలు మహిళలు, ప్రజల ప్రాణాల పట్ల బందిపోట్లు, దోపిడీ దొంగల కంటే ఘోరంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో నారా వారి పాలన కాస్తా కల్తీ సారావారి పాలనగా మారింది. రాష్టాన్ని చీఫ్ మినిస్టర్ పరిపాలిస్తున్నట్టు కాక చీఫ్ లిక్కర్ మాఫియా పాలిస్తున్న చందంగా తయారైంది. ఇది మంచి ప్రభుత్వం కాదు.. రాష్టాన్ని కల్తీ మద్యంలో ముంచే ప్రభుత్వమన్న విషయం కూడా తేలిపోయింది. ప్రజలకు అందిస్తున్నది కూడా సుపరిపాలన కాదు కల్తీపాలన అన్నది కూడా ప్రజలకు అర్థమయింది. ఇది కూటమి ప్రభుత్వ పాలన కాదు, కల్తీ ప్రభుత్వ పాలన, ప్రజలకు అందుతున్నది గుడ్ గవర్నెన్స్ కాదు.. కల్తీ మద్యాన్ని అందిస్తున్న పాలన అన్న విషయం కూడా తేలిపోయింది. వైయస్ జగన్ హయాంలో రాష్టాన్ని నాణ్యమైన విద్యాంధప్రదేశ్, వైద్యాంధప్రదేశ్‌గా మార్చాలని తాపత్రయపడితే.. చంద్రబాబు నాయుడు మాత్రం నాసిరకం మధ్యాంధప్రదేశ్‌గా మార్చడానికి ప్రయత్నిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. కారణం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి రాష్ట్రంలో మద్యం అమ్మకాలు జోరు పెరగ్గా.. కల్తీ మద్యం అమ్మకాల కోసం అయితే చంద్రబాబు ఏకంగా ప్రణాళికలు రచిస్తున్నారు.

# ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే వేముల వీరేశం





**అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గ ప్రతినిధి**

రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా నకిరేకల్, కట్టంగూర్ , నార్కట్ పల్లి, మండలాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన సంవత్సరంలో రైతులకు ఏ ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేశామని, ఎంత ధాన్యం వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. రైతులు ఎవరు కూడా దళారుల చేతిలో పడకుండా తాము పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని అన్నారు. రైతులు నష్టపోకుండా దాన్యం కొనుగోలు కేంద్రాలలో రిజిస్టర్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలు మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిరుపేద బ్రాహ్మణులకు నిత్యావసరాల వితరణ



**అక్షర కలం/ భద్రాచలం**

భద్రాచలం శ్రీ సత్యసాయిబాబా మందిరంలో శ్రీరామాయణ పారాయణ సమితి మరియు శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం, భద్రాచలం వారి సంయుక్త ఆధ్వర్యంలో నలభై ఎనిమిదవ నెల పేదబ్రాహ్మణకుటుంబాలకునిత్యావసరాల వితరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా భద్రాచలం గౌరవ శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా యం ఎల్ ఏ మాట్లాడుతూ, ఈకార్యక్రమం ఇన్ని నెలలుగా నిరంతరంగా జరుగుటకు సహకరిస్తున్న దాతలకు , సంఘ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులుపాకాల దుర్గాప్రసాద్ దంపతులు పాకాల లక్ష్మి వారి మనవడు చిరంజీవి రోహన్ పేరున పేద కుటుంబాలకు చీరలు, పంచెలు పంపిణి చేశారు. అధేవిధంగా ఈ కార్యక్రమం లో పవర్ లిఫ్టింగ్ లో నేషనల్ లెవెల్ లో నాలుగు గోల్డ్ మెడల్స్ సాధించిన బ్రాహ్మణ సంఘ సభ్యులు డివి శంకర రావు కి సన్మానం చేసినారు. ఈకార్యమనికి కోవూరు సంతోష్ అద్యక్షత వహించగా, టీవీ చంద్రశేఖర్, ఆర్కే రామారావు, వీవీ కృష్ణమోహన్, లాయర్ పామరాజు తిరుమలరావు, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, డాక్టర్ శివరామ కృష్ణ ప్రసాద్, జి. వి.రామిరెడ్డి, వేలధి శ్రీనివాస్, రామలింగయ్య, పాల్గొన్నారు.

# సమస్య పరిష్కారానికి గ్రామపంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలి...బి ఆర్ ఎస్

**అక్షర కలం /భద్రాచలం**

భద్రాచలం పవిత్ర పుణ్యక్షేత్రంలో గోదావరి నది తీరాన ప్రజలు పితృ కార్యక్రమాలు. పితృదేవతలకు శ్రద్ధ కర్మలు చేసే ఆచారం భద్రాచలంలో ఎప్పటి నుండో ఉంటుంది.. పవిత్ర గోదావరి నది తీరాన కార్యక్రమం చేయటం వల్ల వారి పితృదేవతలకు శాంతి కలుగుతుందని ప్రజల నమ్మకం...ఈ మధ్యకాలంలో భద్రాచలం గ్రామపంచాయతీ అధికారులు గోదావరి నది తీరంలో గోదావరి ఒడ్డున పితృ కార్యక్రమాలను నిర్వహించడానికి వీలు లేదు అని బ్రాహ్మణ పురోహితులను గోదావరి కట్ట దిగొద్దని ఆదేశం జారీ చేయడం చాలా విచారకరమని ఎన్నో ఏళుగా వస్తున్నసంప్రదాయాలనుగ్రామప ంచాయతీఅధి కారులు అడ్డుకుంటున్నారని బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల పార్టీ కోకన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు అన్నారు.. శనివారం గోదావరి ఒడ్డున గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న పురోహితులకు పార్టీ తరపున సంఘీభావం తెలియజేశారు.. గ్రామపంచాయతీ అధికారులు, ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు, పురోహితులు వాళ్ళ తాతల తండ్రుల నుంచి కళ్యాణ కట్ట కింద గోదావరి ఒడ్డున కార్యక్రమాలు నిర్వహించే ఆచారం ఉంది, అట్టి సనాతన ధర్మమైన ఆచారాలను, హైందవ సాంప్రదాయాలును అడ్డుకోవడం మంచిది కాదని అభిప్రాయపడ్డారు. సోమవారం నాటికి సమస్య పరిష్కారం చేయాలని. సమస్యకు పరిష్కారం గ్రామపంచాయతీ అధికారులు చూపకపోతే సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పురోహితులతో పాటు బీఆర్ఎస్ పార్టీ ఆందోళనకు పూర్తి సంఘీభావం తెలుపుతుంది అన్నారు ఈ సంఘీభావం తెలిపిన వారిలో పార్టీ నాయకులు చిట్టి మల్ల అనిల్ కుమార్, సింగిడాల రామకృష్ణ, గోళ్ళ మన్మధరావు, తదితరులు ఉన్నారు.



# ఈ నెల 13 నుండి 10 రోజుల పాటు నగరంలో యజ్ఞంలాగా పారిశుద్ధ్య పనులు...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నగర వ్యాప్తంగా రోడ్లు, డ్రైయిన్ పూడికతీత పనులు పూర్తి చేయాలి**

**ప్రధాన రహదారుల మరమ్మత్తులు చేపట్టాలి**

**ఖమ్మం నగరంలో కాలినడకన తిరుగుతూ, పారిశుద్ధ్య నిర్వహణ, మట్టి తొలగించే యంత్రాల పనితీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





నగరంలో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టేందుకు ఈ నెల 13 నుంచి పది రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలో శనివారం ఉదయం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి బైపాస్ రోడ్, సారధినగర్, ఎఫ్.సి.ఐ. గోడౌన్ రోడ్ ల నందు కలినడకన తిరుగుతూ జిల్లా కలెక్టర్ పర్యటించారు. రోడ్ లకు ఇరువైపులా సైడ్ డ్రైన్ లు, చెత్త, పిచ్చి మొక్కలు, మట్టి పేరుకుపోయిన రోడ్డులను కలెక్టర్ పరిశీలించారు. నగరంలో చేపట్టే ప్రత్యేక పారిశుధ్ధ్య నిర్వహణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ప్రధాన రహదారులు, సెంట్రల్ డివైడర్స్, జంక్షన్ నందు పేరుకపోయిన మట్టిని శుభ్రపరిచే అధునికమైన పవర్ స్వీపింగ్ యంత్రాల పని తీరును ఎఫ్.సి.ఐ. గోడౌన్ రోడ్డులో క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని నగర వ్యాప్తంగా పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేసి, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు. కార్మికులు, జవాన్ వారీగా రోజుకు డివిజన్ల లో ఏ ప్రాంతంలో ఎంతమేర రోడ్లు, కాలువలు శుభ్రం చేయాలో కార్యాచరణ చేయాలని అన్నారు. మున్సిపల్ శాఖ లోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని అన్నారు. చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసే ముందు, శుభ్రం చేసి తర్వాత ప్రజలకు తేడా తెలిసేలాగా ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన అదనపు కార్మికులు, జెసీబీలు, ట్రాక్టర్, స్వీపింగ్ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నగర వ్యాప్తంగా ఉన్న డ్రైయిన్ ల పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. ఏ రోజు తీసిన పూడికతీత అదే రోజు అక్కడి నుంచి తొలగించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. పబ్లిక్ పార్క్, బస్ స్టాప్స్, పబ్లిక్ టాయిలెట్స్ పూర్తిగా శుభ్రం చేయాలని అన్నారు. రోడ్డు మీద నిర్మాణ వ్యర్థాలు, ఎక్కడ పిచ్చి మొక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఉన్న ఫుట్ పాత్ లు, కూడలిలు, డివైడర్ లు శుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా, అధునిక టెక్నాలజీ జోడించి నిర్ధిష్టమైన మరమ్మత్తు పనులు చేయాలని, నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ యజ్ఞం లాగా ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ 10 రోజుల పాటు కొనసాగించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, గ్రీనరీ అధికారిణి రాధిక, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్ లు, జవాన్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మేఘా ర్యాలీ




**అక్షర కలం / ప్రతినిధి : భద్రాచలం**

వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా భద్రాచలంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా ర్యాలీ నిర్వహించారు. సిఆర్పిఎఫ్ నూట నలభై ఒక్కటిబెటాలియన్ అధికారులు బలగాలతోకలిసిర్యాలీనిర్వహించారు. సిఆర్పిఎఫ్ క్యాంప్ నుంచి కాలేజ్ సెంటర్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మదన్మోహన్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో అన్ని డిపార్ట్మెంటులో పనిచేస్తున్న ఉద్యోగులు చిన్న విషయాలకి ఒత్తిడి కి గురవుతున్నారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా స్ట్రెస్నెస్ వల్ల అనేక మరణాలు సంభవిస్తున్నాయని ఆత్మహత్యలు జరుగుతున్నాయని తెలిపారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ ప్రజలందరికీ మానసిక ఒత్తిడి మీద అవగాహన కలిగించేందుకు ర్యాలీలు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను మానసికంగా ప్రశాంతంగా ఉంచడానికి ఈ ర్యాలీ సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదన్మోహన్. డిస్టిక్ గవర్నర్ లయన్స్ క్లబ్, రాజేష్ యాదవ్ సెకండ్ ఇన్ కమాండెంట్ నూట నలభై ఒక్కటి సిఆర్పిఎఫ్ బెటాలియన్, డాక్టర్ రాజశేఖర్. పిల్లల వైద్య నిపుణులు, కమల. లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు భద్రాచలం పాల్గొన్నారు.

# వ్యక్తి నిర్మాణం ద్వారా నె దేశ నిర్మాణం.

**- పేట లో అట్టహాసంగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ శతాబ్ది ఉత్సవాలు.**

**-అడుగడుగునా పూలతో ఘన స్వాగతం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11: అక్షర కలం :**

వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని సంస్కార భారతి ప్రాంత సహకార దర్శి చక్రవర్తి వేణుగోపాల్ అన్నారు. జిల్లా కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ శతాబ్ది ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా పథ సంచలన్ కార్యక్రమాన్ని పళ్ళ హనుమాన్ మందిరం నుంచి ప్రారంభమై సరాఫ్ బజార్... మెయిన్ చౌక్, నుండి సుభాష్ రోడ్... వీర సావర్కర్ చౌరస్తా... సత్యనారాయణ చౌరస్తా... బస్టాండ్ మీదుగా శ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. ముందుగా ప్రార్థన తో పథ సంచలన్ ప్రారంభించారు. శ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజుల్లో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పథ సంచలన్ లో పాల్గొన్న స్వయం సేవకులకు నారాయణపేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మెయిన్ చౌక్ వద్ద అలాగే భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో సత్యనారాయణ చౌరస్తాలో పూలతో ఘణ స్వాగతం పలికారు. అలాగే పలువురు స్వచ్ఛంద, ధార్మిక సంస్థలు స్వయం సేవకులకు పూలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరలక్ష్మి సరోదే, నగర సంఘ్ చాలక్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి తో పాటు స్వయం సేవకులు, తదితరులు పాల్గొన్నారు.





# పలు కుటుంబాలను ఓదార్చి పరామర్శించి, శుభ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగిలేటి..





**అక్షర కలం / పాలేరు:**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. కూసుమంచి మండలంలోని మునిగేపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామా శ్రీను తల్లి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా ఈశ్వరమధారం గ్రామంలో మరో బాధిత



కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుర్రాలపాడులో రెండు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. గుర్రాలపాడు, రెడ్డిపల్లి, ఏదులాపురంలలో జరిగిన పలు వివాహాది శుభకార్యక్రమాలు, పుట్టిన రోజు వేడుకకు హాజరై పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. ఖమ్మం నగరంలోని వాసవి గార్డెన్స్ లో, ఎస్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీడియోస్ కాలనీలో ఇటీవల గుడవర్తి శ్రీనివాస్ తండ్రి గుడవర్తి రామారావు మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# రైతును రాజును చేయాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం : మంత్రి పొంగులేటి

- నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి స్పష్టం





**అక్షర కలం/ నేలకొండపల్లి:**

నేలకొండపల్లి : "రైతును రాజును చేయడం, పేదలకు సొంత ఇల్లు ఇవ్వడం, ప్రతి అర్హుడికి రేషన్ కార్డు అందించడం... ఇదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలంలో శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ముజ్జుగూడెం గ్రామంలో ముజ్జుగూడెం నుండి గువ్వలగూడెం వరకు రూ. 2.60 కోట్లు అంచనా వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి, పైనంపల్లి గ్రామంలో రూ. 15 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అప్పుల పాలైన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకెళు తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా తగ్గనీయకుండా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు. పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డూ ఇవ్వని పరిస్థితిని మార్చి... ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చామని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదమే ప్రభుత్వానికి బలం కావాలన్నారు. పాలిచ్చే గేదె లాంటి ఈ ప్రభుత్వం ప్రజల దీవెనలతో ముందుకు సాగుతుందని మంత్రి పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి



**నాంపల్లి అక్టోబర్ 11 (అక్షర కలం) ప్రతినిధి :**

నాంపల్లి మండలం:శనివారం రోజు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు శ్రీ దాచేపల్లి నర్సింహా గారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ మండల వెంకన్న గారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ లబ్ధికోసం,సోనియా గాంధీ దగ్గర ఆస్కార్ అవార్డు తీసుకోవాలని కుతూహలం తప్ప, బీసీ సమాజానికి సాధికారత చేకూర్చాలని ఉద్దేశం కాంగ్రెస్ పార్టీ కి లేదని,నిజంగా బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలనే ఉద్దేశం,చిత్తశుద్ధి కాంగ్రెస్ కి ఉండి ఉంటే.. ఆ రిజర్వేషన్ కల్పించేందుకు చేపట్టే న్యాయ ప్రక్రియలోనే ఆ చిత్తశుద్ధి కనిపించేదన్నారు బీసీ రిజర్వేషన్ పై హై కోర్టులో వచ్చిన తీర్పుకి పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజల్లో నమ్మకం కోల్పోయింది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌కు డిపాజిట్ కూడా వచ్చే పరిస్థితి లేదని,బీఆర్ఎస్ చేసిన అరాచకాన్ని ప్రజలు మరిచిపోలేదని, గత ప్రభుత్వంలో సర్పంచుల చావులకు కారణమైన బీ.ఆర్.ఎస్. కు బుద్ధి చెప్పాలని,కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల సర్వే వివరాలను పబ్లిక్ డొమైన్ లో ఎందుకు పెట్టలేదు? అసలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని కులాలు ఉన్నాయో,ఎన్ని కులాలకు రాజకీయ ప్రాతినిధ్యంలో,అధికారంలో స్థానం లేకుండా పోయిందో, తెలంగాణ రాష్ట్రంలో ఏ సామాజికవర్గాలకి రాజకీయ - ఆర్థిక - సామాజిక న్యాయం లోపిస్తుందనే విషయాలను కోర్టుకు చెప్పలేని నిస్సహాయస్థితిలో ప్రభుత్వం ఉండడం వల్లే ఈరోజు బీసీలకు రిజర్వేషన్ దక్కకుండా పోయిందని అన్నారు.గ్రామాలను సైతం గంగలో ముంచిన కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టి బిజెపికి ఓటు వేయాలని వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ పకీరు మోహన్ రెడ్డి గారు,నల్గొండ 2వ పట్టణ అధ్యక్షులు శ్రీ మిర్యాల వెంకటేశం గారు,%దీజీవీ% రాష్ట్ర నాయకులు శ్రీ పిన్నింటి నరేందర్ రెడ్డి గారు ,మండల ప్రధాన కార్యదర్శి శ్రీ పోలగోని శ్రీకాంత్ గారు,యువ మోర్చా మండల అధ్యక్షులు శ్రీ నాంపల్లి సతీష్ గారు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను వరంగల్ ఉర్సుగుట్టకు చెందిన నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. దీపావళి పర్వదినం సందర్భంగా వరంగల్ ప్రతాప్ నగర్ ఉర్సుగుట్టలో జరిపే నరకాసుర వధ ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎంపీ రవిచంద్ర ను కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, కోశాధికారి మరుపల్ల గౌతమ్ తదితరులు ఆహ్వానించారు.దీపావళి సందర్భంగా ఈనెల 19వతేదీ ఆదివారం రాత్రి 8 గంటలకు 58 అడుగుల ఎత్తు గల నరకాసుర విగ్రహాన్ని అత్యంత శక్తివంతమైన బాణాసంచాతో దహనం చేయడం జరుగుతుందని ఎంపీ రవిచంద్రకు వారు తెలిపారు.తమ ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన గత 23 ఏండ్లుగా జరుపుతున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఎంపీ వద్దిరాజును కలిసి ఆహ్వానపత్రికను అందజేయగా,ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రను కలిసిన వారిలో కమిటీ ప్రముఖులు వనం కుమార్,శెట్టి మోహన్,అన్న కుమారస్వామి,తవుటం నర్సింహా,అవునూరి అయిలేశం,మరుపల్ల శివ,గౌడ రామ్,తౌటం సతీష్,ద్రౌపతి సురేష్ తదితరులు ఉన్నారు.

## సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెల్లగడ్డ లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి ఆకస్మిక తనకి చేశారు

**హుస్నాబాద్ అక్టోబర్ 11 (అక్షర కలం ):**

. ఈనెల ఏడవ తేదీన అనుమానాస్పద స్థితిలో విద్యార్థి వివేక్ మృతి చెందిన స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ను ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థి మృతి పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, పోలీసుల విచారణలో మృతికి గల కారణాలు బయటపడతాయన్నారు.



విద్యార్థి మృతి పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారన్నారు. మృతి పై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించారన్నారు. విద్యార్థి కుటుంబానికి ఏ విధంగా న్యాయం చేయాలో ఆలోచన చేస్తున్నామన్నారు. అదేవిధంగా హాస్టల్ కు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయిస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నె రాజు కిషోర్ రమేష్ నాయక్ మహేందర్ రాజు ఉన్నారు.



## మహిళా హక్కులను కాపాడుకుందాం...






**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

మహిళల హక్కులను కాపాడడంలో ఐద్వా కార్యకర్తలు ముందుండాలని ఐద్వ రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి అన్నారు. ఐద్వా ఖమ్మం జిల్లా నాలుగో మహాసభ ఖమ్మం లోని మంచి కంటి భవన్లో పత్తిపాక నాగ సులోచన, షేక్ మెహరున్నిసా బేగం అధ్యక్షతన శనివారం నిర్వహించారు. మహాసభల ప్రారంభ సూచికంగా ఐద్వా పతాకాన్ని ఆవిష్కరించారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందున్నప్పటికీ ఇప్పటికీ వారిపై వేధింపులు, లైంగిక దాడులు, వివక్ష ఇంకా కొనసాగుతున్నాయని అన్నారు. వీటికి వ్యతిరేకంగా కార్యకర్తలు ఉద్యమించి, మహిళల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బండి పద్మ, మెరుగు రమణ మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై వివక్ష రెట్టింపు స్థాయిలో ఉంటుందని విమర్శించారు. మతం పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజలను విడదీస్తూ కుళ్లు రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. 2026 జనవరి 25 నుండి 30వ తేదీ వరకు జరిగే ఆలిండియా ఐద్వా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఐద్వా నాయకులు కత్తుల అమరావతి,గుడిమెట్ల రజిత, ఫరీదా, అమీనా, బీబీ, రమ, నాగమణి, పద్మ, పావని, కుమారి, మంగ తదితరులు పాల్గొన్నారు.


### ఐద్వా నూతన కమిటీ ఎన్నిక

ఐద్వా ఖమ్మం డివిజన్ నూతన కమిటీ శనివారం మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐదవ ఖమ్మం డివిజన్ అధ్యక్షురాలిగా భాగం అజిత, కార్యదర్శిగా పత్తిపాక నాగ సులోచన ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఖమ్మం డివిజన్లో ఐద్వాను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు.

## నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేసిన జిల్లా విద్యాధికారిణి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

**ఖమ్మం ప్రతినిధి/అక్షర కలం:**

నేలకొండపల్లి మండలం సుర్ధేపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తూ, ప్రస్తుతం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో డిప్యుటేషన్ పై పనిచేయుచున్న టి. లక్ష్మణ్ రావు ను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారిణి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. టి. లక్ష్మణ్‌రావు, స్కూల్ అసిస్టెంట్, తన హెడ్‌క్వార్టర్ వదిలి కొణిజర్ల సమీపంలోని క్రాకర్స్ దుకాణానికి వెళ్లి, ఇతరులతో కలిసి వాగ్వివాదం చేయటంతో పాటు, అసభ్యపదజాలంతో దూషించి, సీసీ టివి కెమెరాలను ధ్వంసం చేసిన ఆరోపణలపై, కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదయినట్లు జిల్లా విద్యాధికారిణి అన్నారు. తెలంగాణ సివిల్ సర్వీస్ కండక్ట్ రూల్స్‌కు విరుద్ధంగా ప్రవర్తించినందుకు, తన చట్టబద్ధమైన విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, శాఖ ప్రతిష్టను భంగపరిచే చర్యలకై సస్పెన్షన్ చేస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో జిల్లా విద్యాధికారిణి పేర్కొన్నారు.



## 15.60 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత: ధన్వాడ ఇంచార్జ్ ఎస్సై సురేష్




**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్, 11.**

ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో బొలెరో వాహనంలో అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తుంటే ఎమ్నొన్ పల్లి గ్రామ శివారులో టాస్క్ ఫోర్స్ ధన్వాడ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి విచారించగా నర్వ మండలంలో పలు గ్రామాల్లో పిడిఎస్ రైస్ సేకరించి కర్ణాటక తీసుకెళుతున్న బొలెరో డ్రైవర్ నరేందర్ , తండ్రి శాంతన్న, తిరుమలాయపల్లి గ్రామం, మదనాపురం. ఓనర్ బాలరాజు , తండ్రి ,నాగప్ప, శ్రీరామ్ నగర్ కాలనీ, మక్తల్ 15.60 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకొని డీటి పంచనామా అనంతరం డ్రైవర్, ఓనర్ల లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ధన్వాడ ఇంచార్జ్ ఎస్సై సురేష్ తెలిపారు.ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన రవాణా చేసిన ఇతరులకు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## అక్రమంగా మొర్రం తరలిస్తున్న టిప్పర్ పట్టివేత: - ధన్వాడ ఇంచార్జ్ ఎస్సై - సురేష్

**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11.**



ధన్వాడ : ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా మొరం మట్టి తరలిస్తున్న టిప్పర్ ను ఎమ్నొన్ పల్లి గ్రామ శివారులో ధన్వాడ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా టిప్పర్ డ్రైవర్ నరేందర్, తండ్రి నరసింహులు, షేర్నా పల్లి, నారాయణపేట. బోడపల్లి అంజనేయులు, తండ్రి ,నరసప్ప, బిజ్వార్, అనే వ్యక్తులు మంత్రోని పల్లి నుండి ఎమ్నొన్ పల్లి గ్రామం కి అక్రమంగా తరలిస్తుంటే పట్టుకుని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ధన్వాడ ఇన్చార్జ్ ఎస్సై సురేష్ తెలిపారు.

## నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి. - డిఎస్పీ ఎన్ లింగయ్య .

**అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్, 11.**

నారాయణపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు డీఎస్పీ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాలో జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారించి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు.ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలిపూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి.కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలిఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు.కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి అని తెలిపారు.సామాజిక అంశాలు అయిన సైబర్ నేరాలు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ పై ముందస్తు భద్రత పరమైన చర్యలు తీసుకోవాలని,గ్రామాలలో సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని తెలిపారు. ఈ సమావేశంలో సీఐ శివశంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రాముడు, స్టేషన్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న పెన్షనర్ల పి ఆర్ సి,డి ఆర్ లు త్వరగా అమలుపరచాలి

**జిల్లా పెన్షనర్ల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ బి మోహన్ రావు, ఎస్ ఆంజనేయులు**



**నల్లగొండ అక్టోబర్ 11 (అక్షర కలం) ప్రతినిధి :**

శనివారం జిల్లా పెన్షనర్ల భవన్లో మండల శాఖ అధ్యక్షుడు గజవెల్లి సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ నగదు రహిత వైద్యాన్ని త్వరలో అమలుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. నూతనంగా మండల శాఖ ఎన్నికైన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి కోట్ల రామలింగం ప్రమాణం స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా 40 మంది పెన్షనర్ల జన్మదిన వేడుకలు జరిపి జ్ఞాపికలను అందజేశారు. ఈ సమావేశంలో మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాదవాసుదేవ్ ,జె ల్లా పుల్లయ్య, జి సుధాకర్ ,ఎం శేషారెడ్డి ,శ్రీవిద్య ,టి రమేష్ ,వి చంద్రమౌళి, బిక్షం ,ఎం గోపాల్ రెడ్డి, జి రవీంద్రనాథ్, ఎస్ సత్తయ్య, సిహెచ్ శంకరయ్య, ఎండి ఆజాం అలీ, ప్రసాద్, అద్దంకి లక్ష్మయ్య, ఉమామహేశ్వరరావు, జి రవీందర్ ,ఎండి అఫ్జల్ , బాలరాజు ,వేణుగోపాలరావు ,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి.

**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 11.**




తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల ముందు హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఏకశిలా పార్క్ దగ్గర జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న అప్పటి తెలంగాణ పిసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నెలలోపు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘ నాయకులను పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య ఇప్పటివరకు ఎక్కడ కూడా ప్రస్తావించడం లేదు.పరిష్కార రూపం దాల్చలేదు ఇప్పటికైనా ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేస్తురు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటి తారీకు నాడు వేతనాలు చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న జిల్లా ప్రభుత్వ సెక్టోరియల్ అధికారుల జిల్లా సమగ్ర శిక్ష సిబ్బంది, మండలంలోని ఎం ఆర్ సి లో పనిచేస్తున్న సిబ్బంది పాఠశాలలలో పనిచేసినటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులకు నేటి వరకు వేతనాలు రాలేక ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు.సమగ్ర శిక్ష లో పనిచేసే ప్రతి ఉద్యోగికి ఉద్యోగ భద్రత లేక మరణించిన ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడడం జరిగింది.ప్రమాదానికి గురైన ఉద్యోగులు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులు ఆర్థిక సమస్యలలో కొట్టుమిట్టాడుతున్నారు.50,00,000/- రూపాయలు ఎక్స్ గ్రేషియా మరియు 50,00,000/రూపాయల బీమా సౌకర్యం హెల్త్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీరటి రాఘవేందర్ నాయుడు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు.కుమ్మరి వెంకట్రాములు సమగ్ర శిక్ష జిల్లా నాయకులు.ఎండి సలీం సమగ్ర శిక్ష జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "వాడపల్లి పోలీస్ ఎస్సై, కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశించినదని పలు పేపర్లలో నల్లగొండ జిల్లా సంచికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవం.

**అక్షర కలం /ప్రతినిధి :**

దామచర్ల మండలం కొత్తపేట తండాకు చెందిన సాయి సిద్ధు అనే యువకుడు ఇటీవల యూరియా కోసం ధర్నా చేశారని వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్ విచక్షణారహితంగా కొట్టారని ఆరోపిస్తూ జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేయగా ఈ ఫిర్యాదు స్పందించిన మానవ హక్కుల కమిషన్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్ లను వెంటనే విధుల నుంచి తొలగించాలని జిల్లా ఎస్పీ గారిని ఆదేశించినది అని వచ్చిన వార్త కథనంలో ఎలాంటి వాస్తవం లేదని జిల్లా ఎస్పీ గారు ఒక ప్రకటనలో తెలిపారు.మానవ హక్కుల కమిషన్ నుంచి నాలుగు వారాల్లో సమగ్ర విచారణ చేసి నివేదిక సమర్పించమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ వాస్తవ విషయాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు వార్తాపత్రికల్లో ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

**కాలుష్య నియంత్రణ అధికారులతో పవన్ చర్చలు**

**అమరావతి**

:ఉప్పాడ మత్స్యకారులతో చర్చించిన తరవాత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాలుష్య సమస్యలపై చర్యలకు ఉపక్రమించారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పవన్ కల్యాణ్ ఇవాళ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

# దేశంలో...నారాయణపేటకు ప్రత్యేక గుర్తింపు.....

## ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీ.కె. అరుణ.

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 11.**





ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీ. కె. అరుణ అన్నారు. పీ. ఎం. ధన్-ధాన్య కృషి యోజన పథకం, పప్పు ధాన్యాల మిషన్ ను భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ ద్వారా శనివారం ప్రారంభించారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నారాయణ పేట మండలం జాజాపూర్ గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరు కాగా, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, నోడల్ అధికారి సాయి బాబా, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకం ఎంతో గొప్ప కార్యక్రమం అని, దేశంలోని 100 జిల్లాలలో నారాయణపేట జిల్లా ఈ పథకం కింద ఎంపిక కావడం ఈ ప్రాంత అభివృద్ధికి శుభ పరిణామం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం కింద ఎంపికైన నాలుగు జిల్లాలలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో నే మూడు జిల్లాలు నాగర్ కర్నూల్, గద్వాల, నారాయణపేట ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. ఈ ప్రాంత రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షతో ప్రవేశ పెట్టిన ఈ పథకం ఆరేళ్ల పాటు కొనసాగుతుందని, ఈ పథకం కింద ప్రతి ఏటా రూ. 960 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆమె తెలిపారు. జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం ద్వారా బడ్జెట్ విడుదల అవుతుందన్నారు. వ్యవసాయ రంగం తక్కువ ఉత్పాదకత, తగినంత హామీ లేని నీటిపారుదల, పరిమిత రుణ లభ్యత మరియు పంటకోత తర్వాత మౌలిక సదుపాయాలు లేకపోవడం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, వ్యవసాయ సామర్థ్యం సమృద్ధిగా ఉన్నప్పటికీ, ఉత్పాదకత మరియు ఆర్థికాభివృద్ధి పరంగా వెనుకబడిన అనేక జిల్లాల్లో ఈ సవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ఈ అంతరాలను పరిష్కరించాల్సిన అవసరాన్ని గుర్తించి, భారత ప్రభుత్వం 2025 కేంద్ర బడ్జెట్లో "పి ఎం ధన్ ధాన్య కృషి యోజన (పి ఎం డి డి కె వై)" కింద 100 ఆకాంక్షాత్మక వ్యవసాయ జిల్లాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించిందని అందులో భాగంగానే నారాయణ పేట జిల్లాను ఆ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని ఆమె చెప్పారు. ఆకాంక్ష జిల్లాల కార్యక్రమం విజయంతో ప్రేరణ పొందిన ప్రభుత్వం, రాష్ట్రాల భాగస్వామ్యంతో, ప్రస్తుత పథకాలు మరియు ప్రత్యేక చర్యలను కలిపి 'ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన'ను చేపడుతుందన్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం విజయవంతం కావడానికి, ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖలు/విభాగాలలో ఉన్న పథకాలను ఉపయోగించుకుంటుందని, వ్యవసాయం %ꢀ% రైతు సంక్షేమ శాఖ చొరవను విజయవంతంగా అమలు చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. గ్రామీణాభివృద్ధి, సహకారం, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు, పశుసంవర్ధక %ꢀ% పాడి పరిశ్రమ, మత్స్య, ఐ సి ఏ ఆర్,, నీతి ఆయోగ్, నాబార్డ్ %ꢀ% రాష్ట్రాలు/ యూటీలు వంటి అనుబంధ మంత్రిత్వ శాఖలు/విభాగాలతో సన్నిహిత సహకారంతో పనిచేస్తుందని ఎంపీ డీకే అరుణ తెలిపారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం జిల్లాకు ఒక ప్రత్యేక జాయిన్ డైరెక్టర్ ను నియమించిందని, వ్యవసాయ రంగంలోని వివిధ రకాల 36 అంశాల కు సంబంధించి ఒక్కో అంశంపై ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించి కేంద్రానికి పంపించడం జరుగుతుందని, కేంద్రం నియమించిన జాయింట్ డైరెక్టర్ వాటిని పర్యవేక్షిస్తారని ఆమె తెలిపారు. జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తుల రైతు సంఘాలను ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీ రుణాలు వస్తాయన్నారు. ఈతడి గొప్ప పథకంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఈ పథకాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని ఎంపీ సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం కింద మన నారాయణ పేట ఎంపిక కావడం ఈ ప్రాంత అభివృద్ధికి నాంది అన్నారు. ఈ పథకం ముఖ్య లక్ష్యాలు.. వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం, పంట వైవిధ్యీకరణ %ꢀ% పంట తీవ్రత పెరుగుదల,స్థిరమైన వ్యవసాయ పద్ధతులు,పంటకోత తర్వాత నిల్వ మరియు విలువ జోడింపును పెంచడం,నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక క్రెడిట్‌ను సులభతరం చేయడం అని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం విజయవంతం కావడానికి, ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖలలో ఉన్న పథకాలను ఉపయోగించుకుంటుంది. 2018 - 19 నుంచి ఆస్పిరేషన్ బ్లాక్ కొనసాగుతోందని, 2021 లో మన జిల్లాలోని నర్వ మండలం ఆ బ్లాక్ కింద ఎంపిక అయిందని, నీతి అయోగ్ ద్వారా రూ.2 కోట్ల నిధులు వచ్చాయని ఆమె తెలిపారు. ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం లోని వంద ఆస్పిరేషన్ లలో వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ కు సంబంధించి 29 పథకాలు ఉంటాయన్నారు. వాటిలో

## వ్యవసాయ పరిశోధన మరియు విద్య విభాగం,

మత్స్య శాఖ,పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ, సహకార మంత్రిత్వ శాఖ,జలవనరులు, నదీ అభివృద్ధి %ꢀ% గంగా పునరుజ్జీవన శాఖ, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ పథకాలు ఉంటాయని ఆమె తెలిపారు. పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకాన్ని శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారని, జిల్లాలో ఈ పథకానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను తయారు చేస్తామని, పథకం జిల్లాలో లాంచ్ అయిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, బీజేపీ ముఖ్య నేతలు నాగురావు నామాజీ, రతంగ్ పాండ్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, ప్రధాన కారదర్శులు తిరుపతి, లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, సిద్ధి వెంకట్ రాములు, పాల్గొన్నారు.

# ప్రారంభమైన ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన (పీఎండీడీకేవై)....

**హైదరాబాద్ అక్టోబర్ 11 (అక్షర కలం) ప్రతినిధి :**



పథకం జాతీయ వ్యవసాయ విజ్ఞాన సముదాయం, పూసా, న్యూఢిల్లీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా, ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజి రెడ్డి గారు తన ప్రసంగంలో మాట్లాడుతూ ఉద్యాన పంటల ఉత్పత్తి ఇప్పటికే 350 మిలియన్ టన్నులకు చేరిందని ఇది సాధారణ వ్యవసాయం కంటే ఎక్కువ అని రైతులకు ఆయన వివరించారు. రైతులను అవకాడో, కూరగాయల వంటి ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని మరియు మామిడి పండ్లలో బ్యాకింగ్ వంటి పద్ధతులను పాటించి సహజ వ్యవసాయం చేయాలని, ఉద్యాన పంటల ద్వారా రైతులు ఎక్కువ ఉత్పత్తి మరియు ఉత్పాదకతల ద్వారా లాభదాయకం పొందుతారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ఇలాంటి మంచి పథకాలను మరియు రాయితీలను వినియోగించుకొని రైతులు లాభాల దిశలో ఉండాలని ఆయన తెలిపారు. అనంతరం గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు తన ప్రసంగంలో మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడానికి, ఉత్పాదకతను పెంచడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి 100 జిల్లాలను ఈ పథకం లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తులు సెప్టెంబర్ 2025లో అందుబాటులోకి వస్తాయని, ఈ పథకం కింద 1.7 కోట్ల మంది రైతులు, ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన తెలిపారు. పీఎం-కిసాన్, పీఎంఎఫ్‌బీవై, పీఎంకేఎస్వై వంటి 36 వ్యవసాయ పథకాలను ఈ పథకం ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చామని ఆయన వివరించారు. ఈ (పీఎండీడీకేవై) పథకం వార్షిక బడ్జెట్ ?24,000 కోట్లు, 2025-26 నుంచి 2030-31 వరకు ఆరు సంవత్సరాలకు మొత్తం ?1.44 లక్షల కోట్లు ఖర్చు చేయనున్నారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా అమలు జరిగేలా జిల్లా స్థాయిలో జిల్లా ధన్-ధాన్య సమితిలను ఏర్పాటు చేశారు. ఈ సమితులకు జిల్లా కలెక్టర్ నేతృత్వం వహిస్తారు. సాగునీరు, నిల్వ సౌకర్యాలు, రుణాలు, శిక్షణ మరియు ఆధునిక సాంకేతిక మద్దతును అందించడం ద్వారా గ్రామీణ సమాజాలను బలోపేతం చేయడమే ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం. అదనపు వివరాలకు రైతులు స్థానిక వ్యవసాయ కేంద్రాలను లేదా ప్రభుత్వ వెబ్‌సైట్‌లను సంప్రదించవచ్చు. అనంతరం రైతులు ఉద్యాన శాస్త్రవేత్తలతో వివిధ అంశాలపై చర్చలు జరపడం జరిగింది. అందులో భాగంగా కరివేపాకు, మునగ వంటి ఇతర పంటలను కూడా ఇతర పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయ అధికారి డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ మరియు డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ టి. సురేష్ కుమార్, డాక్టర్ ఎస్. మల్లేష్, శ్రీమతి సింధుజ మరియు డాక్టర్ జి. సతీష్ రైతులు, విద్యార్థులు, బోధన, బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955